ప్రజాశక్తి

మంగళవారం 7 అక్టోబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

అదాని సిమెంట్‌పై

ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకోవాలి

ప్రజాశక్తి -యంత్రాంగం

అదాని సిమెంట్ పరిశ్రమపై ఈ నెల 8వ తేదీన ఏర్పాటుచేసే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకోవాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు పలుచోట్ల ఆటో జాతా ద్వారా ప్రచారం నిర్వహించారు.

గాజువాక : గాజువాక పరిధి ఆటోనగర్, దుర్గానగర్ పిఎస్.కాలనీ, చినగంట్యాడ, గొంతువానిపాలెం, సింహగిరి కాలనీ, బీసీ రోడ్డు, 100 అడుగుల రోడ్డు, శ్రీనగర్, బానోజీతోట, వాంబే కాలనీ, అప్పన్న కాలనీ, అక్కిరెడ్డిపాలెం ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కొత్త గాజువాక జంక్షన్‌లో జరిగిన సభలో సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడుతూ, గంగవరం పోర్టు వల్ల ఇప్పటికే ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతుంటే పుండు మీద కారం చల్లినట్లు అదాని సిమెంట్ కంపెనీని

ప్రచారం చేస్తున్న మల్కాపురం సిపిఎం నాయకులు

సిపిఎం ఆధ్వర్యాన పలు చోట్ల ఆటో ప్రచార జాతా

ఏర్పాటుచేస్తున్నారని తెలిపారు. ఈ సిమెంట్ కంపెనీ వల్ల కార్బన్ డయాక్సైడ్, పొటాషియం తదితర ప్రమాదకర వాయువులు విడుదలై కేన్సర్, పచ్చకామెర్లు, గర్భస్రావాలు తదితర వ్యాధులకు గురవుతారని తెలిపారు. ఈ నెల 8వ తేదీన జరిగే పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యులు బంగారు నాయుడు, ఎ.లోకేష్, జి.రాము

మిగతా 2లో..

ప్రజాభిప్రాయ సేకరణ స్టేజ్ నిర్మాణం అడ్డగింత

స్కూల్ పిల్లలతో కలిసి ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

గాజువాక : పెదగంట్యాడ మండల పరిధిలో అదాని సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించి ఈ నెల 8వ తేదీన నడుపూరు జిల్లా పరిషత్ హైస్కూల్ వెనుక మైదానంలో ప్రజాభిప్రాయ సేకరణకు సబంధించి ఏర్పాటుచేస్తున్న స్టేజ్ నిర్మాణ పనులను స్థానిక ప్రజలు అడ్డుకున్నారు. వీరికి సిపిఎం నాయకులు నమ్మి రమణ, డి.వెంకట్రావు, అయోధ్యరామ్ మద్దతు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఫ్యాక్టరీ నిర్మాణం కాకూడదని వారంతా హెచ్చరించారు. సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆందోళన సాగడంతో అదాని గంగవరం పోర్టు అధికారులు స్టేజ్ నిర్మాణాన్ని తొలగించి ఆ సామాన్లను లారీల్లో లోడ్ చేసి తరలించుకుపోయారు. దీంతో ఇది మొదటి విజయంగా స్థానికులు భావిస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ఎక్కడ జరిగినా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ ఆందోళనకు మరికొన్ని పార్టీలతోపాటు జనవిజ్ఞాన వేదిక నాయకులు పాలూరు లక్ష్మణస్వామి, డాక్టర్ ఎం.రమేష్‌కుమార్ మద్దతు తెలిపారు.

ఇంధన అవసరాలకు 112 నౌకల నిర్మాణం

'శివాలిక్'కు స్వాగతంలో కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్

శివాలిక్ నౌకలో కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ తదితరులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

దేశీయ లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ కోసం 112 వెస్సెల్స్ అవసరం అని, షిప్పింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా (ఎస్‌సిఐ) సాంకేతిక మద్దతుతో 2030లోగా దేశీయంగా నిర్మాణం చేసేందుకు దేశీయ పెట్రోలియం సంస్థలతో ఇప్పటికే ఎంఒయు కుదిరిందని కేంద్ర పోర్టులు, నౌకాయాన, జలరవాణా శాఖా మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. దేశపు తొలి వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్ (విఎల్‌జిసి) నౌక 'శివాలిక్'కు విశాఖపట్నం పోర్టులో సోమవారం ఆయన ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శివాలిక్ నౌకలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, షిప్ బిల్డింగ్ సెంటర్ల అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇస్తుందని ఆంధ్రప్రదేశ్ దుగ్గిరాజు పట్నంలో స్థాపించ బోయే షిప్ బిల్డింగ్ క్లస్టర్‌కు కేంద్ర సహకారం ఉందని తెలిపారు. శివాలిక్ నౌకను మన షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ 2025 సెప్టెంబర్ 10వ తేదీన కొరియా దేశం నుంచి కొనుగోలు చేసిందని తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేయబోయే 112 షిప్పుల్లో ఒక వెస్సెల్ కోసం రాగల 15 రోజుల్లో ఎస్‌సిఐ టెండర్‌ను పిలవబోతుందన్నారు. నౌక విజయవంతంగా తన తొలి ఎల్‌పిజిసరుకు నిర్వహణను పూర్తి చేయడంలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అందించిన సహకారాన్ని సోనోవాల్ అభినందించారు. 'శివాలిక్ నౌక భారత జెండా కింద నడుస్తుండడం భారత సముద్ర యాన చరిత్రలో ఒక గర్వకారణం' అని పేర్కొన్నారు. ఇది ఆత్మనిర్భర్ భారత్, మారిటైమ్ ఇండియా విజన్ 2030 లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, భారత నౌకాశ్రయ రంగం ప్రపంచవ్యాప్తంగా పోటీ పడి నిర్మాణాలు సాధించే దిశగా సాగుతోందని తెలిపారు. ఇందన రంగంలో ప్రపంచంలోనే చైనా ముందుందన్నారు. 2047 నాటికి భారతదేశం షిప్ బిల్డింగ్, మారిటైమ్ సెక్యూరిటీలో ప్రపంచంలో నెంబర్ 5 స్థానమే తమ లక్ష్యం అని ప్రకటించారు.

విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, ఈ తరహా ఆధునిక కార్యక్రమాల ద్వారా త్వరలో ప్రతి ఇంటికీ గ్యాస్ సరఫరా సాధ్యమవుతుందని తెలిపారు. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తుమాట్లాడుతూ ఎస్‌సిఐ తీసుకున్న ఈ పురోగమన

మిగతా 2లో..

బినామీ పేర్లతో రుణాలపై మహిళల ఆందోళన

▶ వార్త 5లో..

స్వచ్ఛ అవార్డులు ప్రదానం

▶ వార్త 2లో..

విశాఖ చేరుకున్న మహిళా క్రికెటర్లు

▶ వార్త 2లో..

కారుణ్య నియామక పత్రాలను అందిస్తున్న కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్

29 మందికి కారుణ్య నియామకాలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : వివిధ శాఖల పరిధిలో పనిచేసేందుకు కారుణ్య నియామకాల కింద 29 మందికి జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ నియామక పత్రాలు అందేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్.భవానీశంకర్‌తో కలిసి 16 మందికి జూనియర్ అసిస్టెంట్లు గాను, టైపిస్టులుగా 8 మందికి, ఆఫీసు సబ్ ఆర్డినేట్లుగా ఐదుగురికి కలెక్టర్ నియామక పత్రాలను అందజేశారు. బాధ్యతగా వ్యవహరించాలని, క్రమశిక్షణతో విధుల పట్ల అంకితభావం ప్రదర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎ.సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే కారుణ్య నియామకాలు

ఎపిఎస్‌పిఇ జెఎసి వైస్ చైర్మన్ బి.రామలింగారెడ్డి డిమాండ్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఎపిఇపిడిసిఎల్‌లో కారుణ్య నియామకాలు కల్పించడంలో కొత్త కొత్త పేర్లు పెట్టి కన్సాల్‌డేట్ పే ఇస్తున్న పద్ధతిని తక్షణం రద్దుచేసి, గత నాలుగు దశాబ్దాల నుండి అమలులో ఉన్న పద్ధతిని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) వైస్ చైర్మన్ బి.రామలింగారెడ్డి డిమాండ్ చేశారు. ఎపిఇపిడిసిఎల్ పరిధిలోని 11 జిల్లాల నుండి వందలాది మందితో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సోమవారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ యూనియన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం గత మూడు దశాబ్దాల నుండి అమలు జరుపుతున్న పద్ధతి ప్రకారం పెండింగ్‌లో ఉన్న 4 డిఎలు, డిఆర్ లోను మంజూరు చేయాలన్నారు. పదేళ్ల సర్వీస్ దాటిన వారందరికీ 2018 డివిజన్‌లో మంజూరు చేసిన సర్వీస్ ఇన్సెంటివ్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగులకు, పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు పూర్తి వైద్య ఖర్చులు చెల్లించాలని కోరారు. విద్యుత్ శాఖలో ఔట్సోర్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం సమ్మె నోటీసు ఇచ్చామని, తమ డిమాండ్లను నెరవేర్చకుంటే సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ డిస్కం చైర్మన్ విఎస్‌ఆర్‌కె.గణపతి, విశాఖపట్నం రీజియన్ జెఎసి కన్వీనర్ కె.తేజ భాస్కరరావు, విశాఖపట్నం రీజియన్ జెఎసి చైర్మన్ ఎ.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాలో మాట్లాడుతున్న రామలింగారెడ్డి

జెఎసి మహా ధర్నాకు మద్దతు

విద్యుత్ కార్మిక ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ, యాజమాన్యాలపై పోరాటం చేస్తున్న పవర్ జెఎసికి మద్దతు తెలుపుతున్నట్లు స్ట్రగుల్ కమిటీ (ఎపిఇపిడిసిఎల్) డిస్కం అధ్యక్షులు వేపాడ సత్యనారాయణ, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ప్రేమ చంద్రశేఖర్, స్టేట్ ఆఫీస్ బేరర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన మహా ధర్నా శిబిరం వద్దకు వచ్చి మద్దతు తెలిపారు.

పోర్టులో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపికాలనీ: కేంద్రపోర్టులు నౌక జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సోమవారం ప్రారంభించారు. అనంతరం సాగరమాల కన్వెన్షన్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఈస్ట్ క్వే (ఈ క్యు)-1ఏ టెర్మినల్ ఆపరేషన్ మెయింటెనెన్స్ ప్రాజెక్ట్‌ను విశాఖలోని గ్రీన్‌ఎనర్జీ రిసోర్సెస్‌కు రూ.130 కోట్ల వ్యయంతో అప్పగించామని, ఈ ప్రాజెక్ట్‌లో 120 టన్నుల సామర్థ్యం గల రెండు హార్బర్ మొబైల్ క్రేన్లు అనుబంధ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సంవత్సరానికి 3 మిలియన్ మెట్రిక్ టన్నుల అదనపు సామర్థ్యం పెరుగుతుందని, దాదాపు 150 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, పోర్ట్ లాజిస్టిక్స్ వ్యయాలు తగ్గి, విశాఖపట్నం తూర్పు తీరంలోని ప్రధాన కార్గోహబ్‌గా మరింత అభివృద్ధి కానుందని తెలిపారు. స్మార్ట్‌వీడియో సర్వైలెన్స్ ప్రాజెక్ట్‌ను రూ.37.53 కోట్లతో ప్రారంభించామన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను రైల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, హైదరాబాద్ సంస్థ చేపట్టిందని, ఇందులో ఎఐ/ఎంఎల్ ఆధారిత వీడియో విశ్లేషణ సాంకేతికత, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉంటాయని, 12 నెలల్లో పూర్తికానున్న ఈ ప్రాజెక్ట్ పోర్టు భద్రత, ఆపరేషనల్ సామర్థ్యం, పర్యవేక్షణ సామర్థ్యాలను పెంచుతుందని వివరించారు. వీటితో పాటు డిజిటల్ హెల్త్‌కార్డ్‌సిస్టమ్ ప్రాజెక్ట్‌ను విశాఖపట్నం ట్రియున్‌ఫడర్ ప్రైవేట్ లిమిటెడ్ చేపట్టనుందని, రూ.1 కోటి వ్యయంతో దీనిని అమలు చేయనున్నట్టు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ 3 నెలల్లో పూర్తవుతుందని, ఉద్యోగులు, పెన్షనర్లు ఆధారితులకు క్యూఆర్ / ఆధార్ లింక్‌డ్ డిజిటల్ హెల్త్‌కార్డులు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్, పి.విష్ణుకుమార్‌రాజు, పోర్టు అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

అదాని సిమెంట్‌పై ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకోవాలి

తదితరులు పాల్గొన్నారు.

ములగాడ : అదాని సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులు ఆపాలని, 10 లక్షల మంది ప్రాణాలు కాపాడాలని, ప్రజాభిప్రాయ సేకరణ ప్రజలు అడ్డుకోవాలని కోరుతూ సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో 62వ వార్డు త్రినాధపురంలో ఆటో ప్రచారాన్ని మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెదగంట్యాడలో ఈ సిమెంట్ ఫ్యాక్టరీ పెడితే 10 లక్షల మందికి ప్రమాదమని తెలిపారు. అదాని గ్రూప్ సిమెంట్ ఫ్యాక్టరీకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వకూడదని, కూటమి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఆటో ప్రచారం 40, 58 నుండి 63 వార్డుల పరిధిలో షిప్‌యార్డు, హెచ్‌పిసిఎల్, విడిఆర్, శరత్ చటర్జీ బోత్ర గోడౌన్స్‌లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ కరపత్రాల పంచుతూ సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల ప్రజలకు కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.పెంటారావు, ఎ.సత్యారావు, ఎన్.శ్రీనివాసరావు, డి.కిషోర్, ఎస్‌ఎస్.అప్పారావు, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంధన అవసరాలకు 112 నౌకల నిర్మాణం

చర్యను అభినందిస్తూ, పోర్ట్ అథారిటీ ఎల్లప్పుడూ అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి విశాఖపట్నాన్ని తూర్పు తీరంలోని ప్రముఖ ఎనర్జీ హబ్‌గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

శివాలిక్ నౌక సిబ్బందితో కేంద్ర మంత్రి సమావేశం

ఈ సందర్భంగా 'శివాలిక్' నౌక అధికారులు, సిబ్బందితో నౌక పైనే కేంద్ర మంత్రి సమావేశమయ్యారు. వారి సేవలను ప్రశంసించారు. షిప్పింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా చైర్మన్ మాట్లాడుతూ, ఒక దాని తర్వాత మరొక షిప్పులను తయారు చేస్తామని, ఇది ఉపాధి అవకాశాలను పెంచుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శివాలిక్ షిప్ కెప్టెన్ భాస్కర్ టాండన్, షిప్పింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా చైర్మన్ వికె.త్యాగీ, విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సెక్రటరీ టి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు అధికారుల యూనిటీ మార్చ్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: ఐక్యతే మా బలం అనే నినాదంతో కెనరా బ్యాంకు అధికారుల సంఘం ఆధ్వర్యంలో విశాఖపట్నం బీచ్ రోడ్డులో సోమవారం యూనిటీ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ రవికుమార్ మాట్లాడుతూ, విశాఖపట్నం వేదికగా నవంబర్ 8, 9, 10 తేదీల్లో జరగనున్న 20వ కెనరాబ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ త్రైవార్షిక సమావేశాలు ఘనంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉందనే సందేశాన్ని అందించడమే యూనిటీమార్చ్ ఉద్దేశం అని తెలిపారు. ఈ మార్చ్ ద్వారా కెనరాబ్యాంకు అధికారుల సంఘం దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంకు అధికారుల ఐక్యతను, సంఘీభావాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. తదనంతరం ఆయన గాదిరాజు ప్యాలెస్‌లో జరిగిన మెంబర్స్ మీట్‌లో పాల్గొని సమావేశ ఏర్పాట్లు కార్యాచరణపై సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ రమాప్రసాద్, జాయింట్ జనరల్ సెక్రటరీ జీవన్ సత్యప్రకాష్, డిజియస్ రామరత్నకుమార్, ఎజియస్ రాకేష్, సెక్రటరీ ఉమామహేష్, 300 మంది అధికారులు పాల్గొన్నారు.

మార్చ్‌లో పాల్గొన్న కెనరా బ్యాంకు ఉద్యోగులు

స్వచ్ఛ అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ : స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా విఎంఆర్‌డిఎ చిల్డ్రన్ ఏరీనాలో స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. విశాఖపట్నం జిల్లాకు ఏడు రాష్ట్ర స్థాయి అవార్డులతో పాటు, 15 కేటగిరీల్లో 45 జిల్లా స్థాయి అవార్డులు వచ్చాయి. రాష్ట్ర స్థాయి అవార్డులను తీసుకునేందుకు ఆయా సంస్థల ప్రతినిధులు, అధికారులు విజయవాడ వెళ్లారు. 15 కేటగిరీల్లో 45 జిల్లా స్థాయి అవార్డులను ఆయా సంస్థల ప్రతినిధులుకు జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లు నాగలక్ష్మి, రాము, పలువురు కార్పొరేటర్లు, జివిఎంసి అదనపు కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

అదాని సిమెంట్ ప్రతిపాదనను రద్దు చేయాలి

మేయర్‌కు సిపిఎం ఫ్లోర్ లీడర్ లేఖ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి పరిధిలోని పెదగంట్యాడ వద్ద జనావాసాల మధ్య అదాని సంస్థకు చెందిన అంబుజా సిమెంట్ కంపెనీ ప్రతిపాదనను రద్దుచేయాలని, ఈ మేరకు జివిఎంసి కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేసి తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని మేయర్ పీలాశ్రీనివాసరావుకు సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు లేఖ రాశారు. ఈ సిమెంట్ కంపెనీ నిర్మాణానికి ఈ నెల 8వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు ఆంధ్ర రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకటించిందని, ఈ కంపెనీ ఏర్పాటు అయితే గాజువాక, పెదగంట్యాడ, కూర్మన్నపాలెం ప్రాంతాలు మొత్తం ప్రమాదకరమైన దుమ్ము, ధూళి విష కణాలతో నిండిపోతుందని వివరించారు. మంచినీరు కాలుష్యానికి గురవుతుందని, ప్రజలు ఊపిరితిత్తులు, శ్వాసకోశ, గుండె, చర్మ, కంటి, రక్త హీనత, గర్భ స్రావం, కేన్సర్ వంటి అనేక ప్రాణాపాయ జబ్బులకు గురౌ తారని తెలిపారు. చుట్టూ ఉన్న కొన్ని వేల నివాస కుటుంబాలు తమ ఇళ్లను వదిలి నిర్వాసితులు అయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. జివిఎంసికి సరఫరా అయ్యే మంచి నీరు ఏలేరు కెనాల్, నీటి రిజర్వాయర్లు విష కాలుష్యానికి గురవుతాయని తెలిపారు. విశాఖ పౌరుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత జివిఎంసి ప్రజాప్రతినిధుల మీద ఉందని పేర్కొన్నారు. తక్షణమే ఎటువంటి జాప్యం లేకుండా జివిఎంసి కౌన్సిల్‌ను సమావేశపర్చి, అదానీ సిమెంట్ కంపెనీని వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి, రాష్ట్ర ప్రభుత్వం అదానీ సిమెంట్ కంపెనీ నిర్మాణానికి అనుమతులు ఇవ్వకుండా, ఆ నిర్మాణ ప్రతిపాదనలు రద్దు చేయాలని కోరాలని కోరారు.

ప్రతిపాదిత అదాని సిమెంట్ కంపెనీ నిర్మాణ 20 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వం గంగవరం పోర్టు నిర్మాణానికి మాత్రమే ఇచ్చిందని, అది కూడా ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) ప్రాతిపదికన ఇచ్చిందని గుర్తుచేశారు. ఆ భూమిలో ఇతర కంపెనీలు, నిర్మాణం చేయకూడదని, 30 ఏళ్ల మాత్రమే లీజు కాలపరిమితి ఉందని తెలిపారు. ఈ 20 ఎకరాల భూ ఒప్పందం చట్ట వ్యతిరేకమైనదని పేర్కొన్నారు. నగర ప్రథమ పౌరుడిగా ఈ నెల 8వ తేదీన జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని జివిఎంసిలోని 25 లక్షల మంది ప్రజల తరుపున ఈ సిమెంట్ కంపెనీ ప్రతిపాదనను వ్యతిరేకించాలని కోరారు.

రేరా చైర్మన్ శివారెడ్డికి సత్కారం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (ఏపి రెరా) చైర్మన్ అరె శివారెడ్డిని సోమవారం క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, బాధ్యత, వృత్తి నైపుణ్యాలను ప్రోత్సహించడంలో ఆయన చేసిన విశేష కృషిని గుర్తిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరె శివారెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల విశ్వాసాన్ని బలోపేతం చేయడం, స్థిరమైన వృద్ధి సాధించడానికి నియంత్రణ సంస్థలు, డెవలపర్ల మధ్య సన్నిహిత సహకారం అవసరమని తెలిపారు. ప్రాజెక్ట్ ఆమోదాల వేగవంతమైన ప్రక్రియలు, గృహ కొనుగోలుదారుల ప్రయోజనాలను రక్షించడంలో ఎపి రెరా చేపట్టిన చొరవలను వివరించారు. క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ కార్యదర్శి వి.శ్రీను మాట్లాడుతూ, వినియోగదారులకు ప్రయోజనం చేకూరేలా, సమగ్ర అభివృద్ధి సాధ్యమయ్యేలా అథారిటీని అందరికీ స్నేహితుడిగా తీర్చిదిద్దడం తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ విశాఖపట్నం, క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు, రాష్ట్రంలోని వివిధ నగర చాప్టర్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసెంబర్ 19 నుండి 21వ తేదీ వరకు విశాఖపట్నంలోని గాదిరాజ్ ప్యాలెస్, కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్న 11వ ప్రాపర్టీ ఎక్స్‌పో బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

విశాఖ చేరుకున్న మహిళా క్రికెటర్లు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ: ఐసిసి ఉమెన్ వరల్డ్‌కప్ 2025లో భారత మహిళా క్రికెట్ జట్టు తన మూడో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో ఈ నెల 9వ తేదీన తలపడేందుకు సోమవారం విశాఖపట్నం చేరుకుంది. విశాఖలో నోవాటల్ హోటల్‌లో బస చేయనున్నారు. వీరు మంగళవారం మధురవాడలోని ఎసిఎ విడిసిఎ మైదానంలో ప్రాక్టీస్ ప్రారంభించనున్నారు. 9వ తేదీన సౌత్‌ఆఫ్రికాతో, 12వ తేదీ ఆదివారం ఆస్ట్రేలియాతో జరగనున్న పోటీలో పాల్గొంటారు. అనంతరం ఇక్కడి నుండి తదుపరి మ్యాచ్‌ల్లో పాల్గొనేందుకు ఈ నెల 13వ తేదీన ఇండోర్ బయలుదేరి వెళతారు.

రూ.10 లక్షలు చెల్లించాలి : సిపిఐ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పార్వతీపురం మన్యం జిల్లా కురపాం గిరిజన బాలికలు పచ్చకామెర్ల బారిన పడి మృతిచెందిన ఇద్దరి పిల్లల కుటుంబ సభ్యులకు రూ.10 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్‌చేశారు. కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినులను సోమవారం సిపిఐ నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. పిల్లల ఆరోగ్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చేరిన పిల్లల కుటుంబాలకు రూ.50 వేలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎ.విమల, ఎం.పైడిరాజు పాల్గొన్నారు.

విద్యార్థినులకు పిడిఎస్‌ఓ పరామర్శ

పచ్చకామెర్ల బారిన పడి కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న కురుపాం గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులను పిడిఎస్‌ఓ విశాఖ జిల్లా కమిటీ నాయకులు సోమవారం పరామర్శించారు. అనంతరం ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హోంమంత్రి వంగలపూడి అనితకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి, సభ్యులు జానకి, తులసి తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM I.A.1016/2024 in O.S.241/2017

Between:
Visakhapatnam Metropolitan Region Development Authority,
Rep. by its Estate Officer,
Visakhapatnam ...Petitioner/Plaintiff
And:
Ommi Paidamma & others
...Respondents/Defendants

NOTICE

To,
R-1: Ommi Paidamma, W/o. late Appanna, R/at Gollala Yendada Village, Visakhapatnam.
R-4: K. Karuna Kumar, S/o. late Suryanarayana, Rtd. A.O, Udyog Bhavan, Siripuram, Visakhapatnam.
R-6: B. Sridhar IAS, Presently working as member Secretary A.P. Pollution Control Board, Amaravathi, Vijayawada.

Please take notice that the above named petitioner/plaintiff filed a petition under order IX Rule 4 of C.P.C. to set aside the dismissal order against the defendants D-1, D-4 & D-6 dt.15-12-2017 in the above suit along with Section 5 of Limitation petition before this Hon'ble Court on that the Hon'ble Court was pleased to order notice to respondents 1, 4, and 6 in the above matter by way of paper publication and the same is posted to **23-10-2025** for appearance of the respondents 1, 4 and 6. Therefore, you are here by attend before the aforesaid mentioned Hon'ble Court at Visakhapatnam on **23-10-2025** at **10:30 A.M.**, personally or through your counsel, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

JANNELA SRINIVASA RAO,
Advocate
Visakhapatnam Visakhapatnam.
Dt. 06-10-2025 **Cell: 9848561176.**

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM I.A.1017/2024 in O.S.241/2017

Between:
Visakhapatnam Metropolitan Region Development Authority,
Rep. by its Estate Officer,
Visakhapatnam ...Petitioner/Plaintiff
And:
Ommi Paidamma & others
...Respondents/Defendants

NOTICE

To,
R-1: Ommi Paidamma, W/o. late Appanna, R/at Gollala Yendada Village, Visakhapatnam.
R-4: K. Karuna Kumar, S/o. late Suryanarayana, Rtd. A.O, Udyog Bhavan, Siripuram, Visakhapatnam.
R-6: B. Sridhar IAS, Presently working as member Secretary A.P. Pollution Control Board, Amaravathi, Vijayawada.

Please take notice that the above named petitioner/plaintiff filed a petition under order IX Rule 4 of C.P.C. to set aside the dismissal order against the defendants D-1, D-4 & D-6 dt.15-12-2017 in the above suit along with Section 5 of Limitation petition before this Hon'ble Court on that the Hon'ble Court was pleased to order notice to respondents 1, 4, and 6 in the above matter by way of paper publication and the same is posted to **23-10-2025** for appearance of the respondents 1, 4 and 6. Therefore, you are here by attend before the aforesaid mentioned Hon'ble Court at Visakhapatnam on **23-10-2025** at **10:30 A.M.**, personally or through your counsel, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

JANNELA SRINIVASA RAO,
Advocate
Visakhapatnam Visakhapatnam.
Dt. 06-10-2025 **Cell: 9848561176.**

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM. E.P. NO. 40/2023 IN DISPUTE NO. 494/2017

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited, Miyapur Branch, Rangareddy Dist, Telangana State. Rep. by its Manager, K.Sridhar .. DECREEHOLDER
And:
M/s. Disha Interiors and 5 Others
. . . JUDGEMENT DEBTORS.

PROCLAMATION OF SALE

Notice is hereby given that by an order of the Court named above the property of 3rd JDR (i.e. K.MURALI KRISHNA, S/o. K.RAMULU) mentioned in the schedule here under has been ordered to be sold by public auction in satisfaction of the claim of the decreeholder mentioned in the above E.P for sum of **Rs.19,07,699/-** (excluding publication charges and battas) up to the date of sale in the aforesaid dispute against the Judgement Debtor mentioned above.

Public are hereby informed that the sale will be by public auction and the same will be held between **10-30 A.M. to 05.00 P.M. on 23-10-2025** at public court i.e. PRINCIPAL JUNIOR CIVIL JUDGE 'S COURT, BHEEMUNIPATNAM. At the sale the public are generally invited to bid either personally or by duly authorised agent subject to terms and conditions to sale which may be had from the counsel for the decree holder whose address particulars are furnished hereunder:

SCHEDULE OF PROPERTY
THE IMMOVABLE PROPERTY OF JDR 3:
All that piece & parcel of site admeasuring 54.65 Sq.yards or 45.69 Sq.Mtrs. being undivided and unspecified share out of 812 Sq.yards or 677.208 Sq.Mtrs together with a flat constructed upto slab level bearing Flat No. 403 measuring 1370 Sft. (including common areas and balconies) in the third floor and car parking measuring 100 Sft. in the stilt of "SIMHAGIRI ENCLAVE" in Plot No.13 of Sirugudi Nagar layout, covered by Patta No.278, Survey No.51. of Yendada Village, with the limits of Greater Visakhapatnam Municipal Corporation, in the registration sub district of Madhurawada, Visakhapatnam and bounded as follows:-
BOUNDARIES OF FLAT NO.403 IN 3rd FLOOR:-
NORTH: SET BACK OPEN SPACE,
SOUTH: STAIRCASE, OPEN SPACE AFTER THAT FLAT NO.402,
EAST: SET BACK OPEN SPACE,
WEST: SET BACK OPEN SPACE.
DHR VALUE :
FA'S VALUE :- Rs.25,00,000/-
JDR VALUE : Not furnished as the Jdr did not furnish the same.

PPS ASSOCIATES,
P MURALI GOPAL, Y SUJATHA, J.V.PREMA SAI, ADVOCATES,
D.NO.49-19-20, LALITHANAGAR, VISAKHAPATNAM 550 016.
Cell: 98483 20248. 97018 62649, 98486 95558.

సిజెఐపై దాడికి యత్నం హేయం

ప్రజాశక్తి- విశాఖ లీగల్ :సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై దాడి యత్నం ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి, ఆందోళనకు గురిచేసిందని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐలు) విశాఖ జిల్లా కమిటీ గౌరవాధ్యక్షుడు బి.రామాంజనేయులు, అధ్యక్షుడు అల్లు సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నూకల వెంకటేశ్వరరావు అన్నారు. బుల్డోజర్ న్యాయానికి వ్యతిరేకంగా ప్రధానన్యాయమూర్తి వాఖ్యల సందర్భంలో దాడి హేయమన్నారు.

దళితులకు వ్యతిరేకంగా వ్యవహరించే సనాతనవాదం దాడి యత్నం వెనుక కనబడుతోందన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ బద్ధంగా న్యాయమే తప్ప, సనాతన ధర్మంతో న్యాయానికి తావు లేదన్నారు సిజెఐపై దాడి ఘటన దేశరాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణిస్తూ, ఐలు విశాఖ కార్యనిర్వాహక కమిటీ ప్రత్యేక సమావేశంలో ఖండిస్తూ తీర్మానం చేశారు.

విశాఖ కలెక్టరేట్ : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయ్‌పై న్యాయవాది కిశోర్‌రాకేష్ దాడికి యత్నించడాన్ని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్బన్న ఖండించారు. భారతదేశంలో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ ఉందని, దళితులైనందుకే బిఆర్ గవాయ్‌పై దాడికి యత్నించారని పేర్కొన్నారు. దళిత, గిరిజనులు ఏ స్థాయిలో ఉన్నా మతోన్మాదులు, మనువాదుల నుండి అవమానాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సిజెఐపై చెప్పుతో దాడి చేయడం అంటే సనాతన పేరుతో నాగరికతను నాశనం చేసే చర్యగా ఉందని అభివర్ణించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిరుకోటి చిరంజీవి పాల్గొన్నారు

అన్నసమారాధన

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 11వ వార్డులో యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో కైలాసనగర్‌లో సోమవారం అన్నసమారాధన నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి రాగాతి అచ్యుతరావు పాల్గొని, భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. 2500 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాగతి అచ్యుతరావు మాట్లాడుతూ,కనకదుర్గాదేవి ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సాయిరాం కేటరింగ్ గంగరాజు, మూతి అప్పారావు, బర్రి సూర్యనారాయణ, సంఘ సభ్యులు, యంగ్ బాయ్స్ యూత్ పాల్గొన్నారు.

డిఎస్‌సి మెరిట్ ర్యాంకర్లను రిజర్వేషన్‌లో లెక్కించడం

రాజ్యాంగ విరుద్ధం

వారిని ఓపెన్ కేటగిరీలో పరిగణించాలి : విదసం ఆధ్వర్యంలో నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న మెగా డిఎస్‌సిలో నష్టపోయిన అభ్యర్థులు

ప్రజాశక్తి -మధురవాడ : మెగా డిఎస్‌సిలో నియామకాల్లో మెరిట్ సాధించిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి అభ్యర్థులను రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా సంబంధిత రిజర్వేషన్ కేటగిరీలో పరిగణించడం వల్ల, రిజర్వేషన్ పోస్టులు తగ్గిపోయి వందలాది మంది అర్హత కోల్పోయి, నష్టపోయారని విస్తృత దళిత సంఘాల (విదసం) ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు ఆరోపించారు. రిజర్వేషన్ అభ్యర్థులైనా మెరిట్ సాధిస్తే వారిని ఓపెన్ కేటగిరీలో పరిగణించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, విద్యాశాఖ స్పందించి, ఆయా తప్పిదాలను సరిచేయడం ద్వారా ఎస్‌సి, ఎస్‌టి, బిసి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. సోమవారం విద్యాశాఖ రీజనల్ డైరెక్టర్ కార్యాలయం వద్ద ఆయా కేటగిరీల అభ్యర్థులతో నిరసన చేపట్టారు.. ఈ సందర్భంగా వెంక రావు మాట్లాడుతూ డిఎస్‌సి నోటిఫికేషన్‌లో రిజర్వేషన్ అమలుకు 2023 జిఒ, 77 రూల్స్ ప్రకారం నియామకం చేపట్టాలన్నారు. అయితే ప్రస్తుతం ఆ జిఒలో పొందుపరిచిన రెండవ క్లాజ్‌లోని నిబంధనలను విస్మరించి నియామకాలు చేపట్టారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఇడబ్ల్యుఎస్ కేటగిరీల అభ్యర్థులు కటాఫ్ మార్కులు దాటి మెరిట్ సాధిస్తే వారిని ఓపెన్ కేటగిరిలో పరిగణించాలన్న నిబంధనలతోపాటు సుప్రీంకోర్టు తీర్పును కూడా ఉల్లంఘించారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, రిజర్వేషన్ అమలులో జరిగిన తప్పిదాలను సరిచేసి, రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. బూల భాస్కరరావు అధ్యక్షతన జరిగిన నిరసనలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలకు చెందిన నష్టపోయిన అభ్యర్థుల పాల్గొని, తమ ర్యాంకు కార్డులు, ఆధారాలతో ఆర్‌జెడి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

టిడిపి కార్యాలయ నిర్మాణానికి సహకరించాలి

ప్రజాశక్తి -పద్మనాభం : మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి మండలంలోని పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు ఆర్థికంగా సహకరించాలని టిడిపి మండల అధ్యక్షులు కోరాడ రమణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్తు బంగ్లాలో పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కొన్నేళ్లుగా పార్టీని నమ్ముకొని ఉన్న నాయకులను అధిష్టానం గుర్తించి, నామినేటెడ్ పదవులు ఇచ్చిందన్నారు. పదవులు పొందిన నేతలతోపాటు పార్టీ మండలస్థాయి ముఖ్యనేతలు విరాళాలు ఇవ్వడంతోపాటు దాతల నుంచి విరాళాలను సేకరించి, పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి సహకరించాలని కోరారు.

వచ్చేఏడాది జనవరి 18న పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్‌టిఆర్ వర్ధంతి నాటికి భవనం పూర్తయ్యేలా చూడాలని కోరారు. నామినేటెడ్ పదవులు పొందిన నేతలను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి కె.దామోదరరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లీలావతి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నందిని, కె.వెంకటలక్ష్మి, నాయకులు ఆర్ఎఎన్ మూర్తి, రామరాజు, జిసిపై నాయుడు, మహేష్ పాల్గొన్నారు.

60 మందికి ఉచిత దంతవైద్యం

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలోని గొట్టిపల్లి సత్యసాయి ఇంటిగ్రేటెడ్ సేవా మందిరంలో సంగివలస అనిల్ నీరుకొండ దంత వైద్యశాల సౌజన్యంతో సత్యసాయి సేవా సంస్థలు గొట్టిపల్లి భజన మండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎన్ఆర్ఐ వైద్యులు మోటూరి ఐశ్వర్య, అంబటి షీల పాల్గొని, 60మందికి దంతపరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోరాడ నాయుడు బాబు, కోఆర్డినేటర్ డబ్బీరు విజయ్‌కుమార్, కన్వీనర్ కోరాడ తమ్ము నాయుడు, డి కార్తీక్, కె.రోహిణి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

సముద్రంలో విద్యార్థి గల్లంతు

పోలుపర్తి అశోక్

ప్రజాశక్తి-పాయకరావుపేట : మండలంలోని పాల్మన్‌పేట బీచ్‌లో సోమవారం ఓ విద్యార్థి గల్లంతయ్యాడు. కోటవురట్ల మండలం కె.వెంకటాపురం గ్రామానికి చెందిన పన్నెండు మంది విద్యార్థులు ఒక ఆటోలో పాల్మనుపేట బీచ్‌కు సోమవారం వచ్చారు. సాయంత్రం బీచ్‌లో స్నానం చేస్తుండగా పెద్ద కెరటం రావడంతో పోలుపర్తి అశోక్ (19) అనే విద్యార్థి సముద్రంలోకి కొట్టుకుపోయాడు. తోటి విద్యార్థులు కాపాడడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. పాల్మంపేట గ్రామ గజ ఈతగాళ్లను రప్పించిన గాలించిన ఆచూకీ లభ్యం కాలేదు. సమాచారం అందుకున్న పాయకరావుపేట పోలీస్ సిబ్బంది, మెరైన్ పోలీస్‌లు బోటు సహాయంతో సాయంత్రం ఆరు గంటల వరకు వెతికినా అశోక్ జాడ కానరాలేదు. పాయకరావుపేట సిఐ ఉత్తర్వు మేరకు ఎస్సై పురుషోత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మండల తహసిల్దార్ ఎస్ఎ మహేశ్వరావు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. కాగా అశోక్ నర్సీపట్నం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్‌లో డిప్లమా తృతీయ సంవత్సరం చదువుతున్నాడు.

పిడుగుపాటుకు పాడి ఆవు దుర్మరణం

ప్రజాశక్తి - కె.కోటపాడు : మండలంలోని కె.సంతపాలెం గ్రామంలో సాయంత్రం ఉరుములు పిడుగులతో కురిసిన వర్షానికు పాడి ఆవు దుర్మరణం చెందింది. గ్రామానికి చెందిన బొడ్డు రమణకు చెందిన పాడి ఆవు పొలంలో మేస్తుండగా పిడుగు పడి సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందింది. రూ.65 వేలు విలువ చేసే ఆవు దుర్మరణంతో రైతు కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపించింది.. ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అప్పన్న సన్నిధిలో కాకినాడ ఎమ్మెల్యే

ప్రజాశక్తి- వేపగుంట : సింహాద్రి అప్పన్నను కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండ బాబు) దంపతులు సోమవారం దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ పర్యవేక్షణాధికారి కె.వెంకటేశ్వరరావు, పిఆర్ఓ నాయుడు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం, స్వామి అంతరాలయ దర్శనం తర్వాత వేదాశీర్వచనం పొందిన ఎమ్మెల్యే దంపతులు, తీర్థప్రసాదాలను స్వీకరించారు.

గీతంలో సెబి నిపుణుడు దేవీప్రసాద్

ఆర్థిక అక్షరాస్యత పెరగాలి

ప్రజాశక్తి -మధురవాడ : దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే ప్రజలలో ఆర్థిక అక్షరాస్యత పెరగాలని సెబి నిపుణుడు చల్లా దేవీ ప్రసాద్ సూచించారు. ప్రపంచ పెట్టుబడిదారుల వారోత్సవం సందర్భంగా డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎకౌంటింగ్, ఫైనాన్స్ విభాగంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఆర్థిక మార్కెట్లలో పారదర్శకతను, పెట్టుబడిదారుల భద్రతకు నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ తీసుకుంటున్న చర్యలను వివరించారు. మేనేజ్‌మెంట్ కోర్సులను అభ్యసించే వారు ఫైనాన్సియల్ లిటరసీ రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై అవగాహనతో పాటు మార్కెట్ల ఒడిదుడుకులను నిరంతరం గమనిస్తూ ఉండాలని సూచించారు. సెక్యూరిటీస్ మార్కెట్లలో వివాదాల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగం పనిచేస్తోందన్నారు. పెట్టుబడుల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆర్థిక అంశాలపై నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ తరుపున బహుమతులను, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎకౌంటింగ్, ఫైనాన్స్ విభాగం అధిపతి డాక్టర్ జివికె. కస్తూరి అధ్యక్షత

పోషకాహారంతోనే రక్తహీనత నివారణ

ప్రజాశక్తి- సీతమ్మధార : పోషకాహారంతోనే రక్తహీనత నివారణ సాధ్యమని ఉత్తర నియోజకవర్గ బిజెపి నాయకులు శ్యామల దీపిక అన్నారు. సోమవారం జివిఎంసి 45వ వార్డు తాటిచెట్లపాలెం జంక్షన్ వద్ద కమ్యూనిటీ హాల్‌లో ఐసిడిఎస్ విశాఖ అర్బన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు.అనంతరం మాట్లాడుతూ, తల్లీబిడ్డ ఆరోగ్యానికి గర్భిణులు మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పౌష్టికాహార ప్రదర్శన స్టాళ్లను పరిశీలించారు. ఐసిడిఎస్ అర్బన్ సిడిపిఒ నీలిమ, వార్డు కార్పొరేటర్ కంపా హనోక్, ఎసిడిపిఒ శ్రీలత, మర్రిపాలెం సెక్టర్ సూపర్వైజర్ జెటిఎన్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని కణమాం అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలలోభాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. పౌష్టికాహార ఆవశ్యకతను వివరించారు. గ్రామ సర్పంచ్ ఆబోతు అప్పల రాము, ఉప సర్పంచ్ సూరిబాబు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజాం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.A.12/2025 in E.P. /2025 in IA 37/20221 in OS 100/2018

పిటిషనర్లు / DHR } బెహరా మాధవరావు (Died) బెహరా విమల వగైరాలు
రెస్పాండెంట్లు / JDR } వెంపలి సూర్యారావు వగైరాలు

To
1st JDR : వెంపలి సూర్యారావు, S/o లేటు సత్యన్నారాయణ, ప్రైవేటు ఉద్యోగి, R/o డోర్ నెం. 58-1-215, వార్డు నెం. 44, కరస, NAD (Po), విశాఖపట్నం టౌన్ & జిల్లా.
2nd JDR : వెంపలి ఇందిర, W/o సూర్యారావు, గృహిణి, R/o డోర్ నెం. 58-1-215, వార్డు నెం. 44, కరస, NAD (Po), విశాఖపట్నం టౌన్ & జిల్లా.

పై నెంబరు పిటిషనులో చనిపోయిన 1వ పిటిషనరు బెహరా మాధవరావుకు వారసులుగా 2 to 7 పిటిషనర్లుగా (2 to 7 DHR గా) చేర్చంచ కోరుచూ 2 to 7 పిటిషనర్లు పై నెంబరు పిటిషను దాఖలు చేసినందున మీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల **తే 23-10-2025దీని ఉదయం 10-30 గం॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరై మనవి చేసుకోవలెను. మీరు అటుల హాజరు కాని యెడల మిమ్ములను ఎక్స్‌పార్టీ చేసి పిటిషనర్లుకు అవసరమగు ఆర్డర్లు జారీ చేయడమగునని యీ నోటీసు మూలంగా మీకు తెలియపర్చడమైనది.

శెట్టి పోలారావు
పిటిషనర్లు (DHRs) తరపు న్యాయవాది,
రాజాం - 532127,
విజయనగరం జిల్లా,
సెల్ : 9985913883

మహారాజశ్రీ VIIIవ అదనపు జిల్లా జడ్జి కోర్టు, గాజువాక
I.A.No. 85/2025 in O.S.No. 59/2018

బిట్వీన్:
శ్రీమతి కర్రి బంగారమ్మ మరియు ఇతరులు ... వాదులు/పిటిషనర్లు
అండ్:
శ్రీమతి కర్రి వరహాలమ్మ మరియు ఇతరులు ... ప్రతివాదులు/రెస్పాండెంట్స్
నోటీసు

టు:
R-7: సంద్రాన చినతల్లి, W/o. (L) అప్పారావు, డో.నెం.32-3-33, నాతయ్యపాలెం, బి.హెచ్.పి.వి.పోస్టు, విశాఖపట్నం.
R-12 : బోరి మహాలక్ష్మి @ చిన్నారి W/o. అచ్చినాయుడు, D/o. గండ్రెడ్డి శంకరమ్మ, డో.నెం. 31-25-1, కుర్మన్నపాలెం, విశాఖపట్నం.

పై నెంబరు గల దావాలో శ్రీమతి కర్రి బంగారమ్మ మరియు ఇతరులు I.A.No. 85/2025 in O.S. 59/2018 అను పిటిషన్ మిమ్ములను ప్రతివాదులు నెం.7 మరియు 12గా చేర్చమని వేసియున్నారు. మీకు ఎన్నిమార్లు పిటీషన్ నోటీసులు పంపించినను మీరు అందుకోనందున ఈ ప్రకటన ద్వారా మీకు నోటీసులు పంపడమైనది. పై నెంబరు గల పిటిషన్ 14-10-2025న వాయిదా అయివున్నది

కావున పై దినమున మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను తెలుపవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(By Order of the Hon'ble Court)
B.YASODHARA VEDAMANI
K.V.RAMANA & K.RAHUL
Advocates, Gajuwaka,Visakhapatnam.
Cell : 9246621519, 9248809471

దావా సమను
మహారాజశ్రీ యలమంచిలి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No. 287 / 2018

వాది: దాడి జగదీష్
ప్రతివాదు: కలవలపల్లి అప్పయ్యమ్మ (Died) వగైరాలు

టు:
6వ ప్రతివాది: కలవలపల్లి గణేష్‌కుమార్, తండ్రి రమణ, మామిడివాడ శివారు చినకలవలపల్లి గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి జిల్లా.

దావా పరిహారం నిమిత్తం మీ మీదపైన వివరించిన వ్యాజ్యము వాది తెప్పించినందు వల్ల దావాకు ప్రత్యుత్తరము చెప్పగా అందు వలన **2025వ సం॥ అక్టోబర్ నెల 9వ తారీఖున పగలు ఉ॥ 10-30 ని॥కు** స్వతహాగా లేక సరియైన భోగట్టా యివ్వబడిన వకీలు ద్వారాగా లేక నరిఅయిన ఏజంటు మూలముగా ఈ కోర్టులో హాజరయ్యేటట్లు యిందువల్ల మీకు ఆజ్ఞాపించడమైనది. మీ ప్రతివాదమునకు ఆధారముగా ఉద్దేశించి యుండే దస్తావేజులన్నింటినీ నీ యొక్క స్టేటుమెంటుతో సహా ఆరోజు హాజరుపర్చుటకు మీకు ఉత్తరువు చేయడమైనది.

పైన చెప్పిన దినమందు మీరు హాజరు కాకుండా తప్పినయెడల మీ పరోక్షమందు పై వ్యాజ్యమును విమర్శ చేసి తీర్మానించబడునని మీరు తెలుసుకోవలసినది.

యల్లపు దాసుబాబు
యలమంచిలి అడ్వకేటు, తులసీనగర్,
తే:06-10-25 యలమంచిలి-531055

వేతన బకాయి చెల్లించాలని ధర్నా

ధర్నా చేస్తున్న క్లాప్ వాహన కార్మికులు

ప్రజాశక్తి- భీమునిపట్నం : రెండు నెలల వేతన బకాయి చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియుయు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జోనల్ కార్యాలయం ఎదుట క్లాప్ వాహన కార్మికులు ధర్నా చేశారు.ఈ సందర్భంగా జోన్ కమిటీ సహాయ కార్యదర్శి రవ్వ నరసింగరావు మాట్లాడుతూ, ఒకటో జోన్ పరిధిలో 21మంది క్లాప్ వాహన కార్మికులకు వేతనాలు అందక కుటుంబపోషణకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి నెలకు ఇస్తామన్న రూ 15 వేలు వేతనం చెల్లించాలని కోరారు.

చెత్త సేకరణకు గ్లౌజ్ లు, చెప్పులు, సబ్బులు, కొబ్బరినూనె, యూనిఫామ్‌లు, రెయిన్‌కోట్లు, ఇతర రక్షణ పరికరాలు ఇవ్వాలన్నారు కార్యక్రమంలో కార్మికులు పి శివ కుమార్, ఎస్ పోతురాజు, ఎన్ రమణ, ఆదినారాయణ, ఎన్ అప్పలరాజు పాల్గొన్నారు అనంతరం జెడ్‌సి ఒమ్మి అయ్యప్పనాయుడుకు వినతి పత్రం అందజేశారు

జిల్లాస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన తర్లువాడ విద్యార్థులు

ప్రజాశక్తి - ఆనందపురం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఫుట్‌బాల్ ఎంపిక పోటీలలో తర్లువాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.విశాఖపట్నంలో జరిగిన ఎంపిక పోటీల్లో అండర్ 14 బాలికల విభాగంలో నవయ, కీర్తన, అండర్17 బాలికల విభాగంలో ఉష, పుష్ప, అండర్17 బాలుర విభాగంలో ఆదర్శ్ అద్భుత ప్రదర్శనతో విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని హెచ్‌ఎం పి. జ్యోతి, పిఇటి పాన్నాడ మాధవరావు, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

ఉద్యోగ ఆధారిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -పద్మనాభం : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణనిచ్చి, ఉద్యోగావకాశాలను కల్పించాలని ఎపి మెప్మా మిషన్ డైరెక్టర్ నిర్ణయించిన నేపథ్యంలో తమ పరిధిలోని నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు, వివరాలను సేకరించాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపిడిఒ కె.రూపేష్ ఆదేశించారు. కు వ్వాలని మండలంలోని 22 గ్రామపంచాయతీలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు పద్మనాభ విశాఖపట్నంలోని బొల్లినేని మెడ్‌స్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీకాకుళం, విశాఖపట్నంలోని నిరుద్యోగ యువతకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వివిధ రంగాలలో ప్లేస్‌మెంట్ లింక్డ్ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణను ఇవ్వడానికి చొరవ తీసుకున్నారన్నారు. సమర్థవంతమైన అభ్యాసం, మెరుగైన బోధనా పద్ధతులు ద్వారా అభ్యర్థులకు కోర్ కంటెంట్, ఆచరణాత్మక శిక్షణను భోజన, వసతి సౌకర్యం కల్పించి ఇవ్వనున్నట్లు తెలిపారు. 18 -28 ఏళ్ల వయస్సు గల ఆసక్తిగల నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులను స్వీకరించారని కోరారు. దీనిపై గ్రామాల్లో దండోరా వేసి ప్రచారం చేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు బొల్లినేని మెడ్‌స్కిల్స్, పిఆర్‌ఒ బషీర్ అహ్మద్‌ను 79930116050 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

పిజిఆర్‌ఎస్‌కు నాలుగు అర్జీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్‌ఎస్)లో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి నాలుగు అర్జీలు అందినట్లు జెడ్‌సి ఒమ్మి అయ్యప్ప నాయుడు తెలిపారు వాటిని తదుపరి చర్యలకు నివేదించామన్నారు.

గూగుల్ డేటా సెంటర్‌కు భూములివ్వం!

• ప్రాణాలర్పించైనా కాపాడుకుంటాం • గ్రామసభలో తర్లువాడ దళిత రైతులు

ఆర్‌డిఒ సంగీత్‌మాధుర్‌కు గోడు వినిపిస్తున్న దళిత రైతులు

ప్రజాశక్తి - ఆనందపురం : జీవనాధారమైన భూములను ఎట్టిపరిస్థితుల్లోనూ గూగుల్ డేటా సెంటర్‌కు ఇచ్చేది లేదని తర్లువాడ దళితులు స్పష్టం చేశారు. ప్రాణాలర్పించైనా భూములను కాపాడుకుంటామని స్పష్టం చేశారు. సోమవారం భీమిలి ఆర్‌డిఒ సంగీత్ మాధుర్ ఆధ్వర్యంలో తర్లువాడ, చుక్కకొండ ప్రాంతంలో గూగుల్ సెంటర్‌కు భూసేకరణకు గ్రామసభను నిర్వహించారు. తహసిల్దార్ శీనుబాబు, గ్రామపెద్దలు, అధికారులు సమక్షంలో నిర్వహించిన గ్రామసభలో, గూగుల్ సెంటర్‌కు భూసేకరణ, పరిహారం వివరాలను ఆర్‌డిఒ వివరించారు.

దీనిపై స్పందించిన స్థానిక దళిత రైతులు, తమకు భూమి కావాలని, నష్టపరిహారం వద్దంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలు అర్పించైనా భూమిని

నిరసన నినాదాలు చేస్తున్న తర్లువాడ దళితులు

కాపాడుకుంటామని గట్టిగా నినదించారు. ఈ సందర్భంలో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఆర్‌డిఒ సంగీత్‌మాధుర్ రైతులను సర్దిచెప్పి, మాట్లాడుకుని నిర్ణయం తీసుకోవాలని సూచించి వెళ్లిపోయారు. ఆర్‌డిఒ వెళ్లిన తర్వాత కూడా దళిత రైతులు నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించారు.

ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో చుక్కకొండలో 102 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక్కో కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున దళిత రైతులకు కేటాయించారని, నాటి నుంచి కొంతమంది రైతులు పంటలు పండించగా, మరికొందరు జీడితోటలు వేసుకుని జీవనోపాధి పొందుతున్నారని, ఇపుడా భూములను గూగుల్ డేటా సెంటర్‌కు ఇచ్చేస్తే తమ బతుకు దుర్భరమౌతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అవిశ్వాసంపై మల్లగుల్లాలు

• ఆఖరి ఛాన్స్‌గా ఎంపిపి పీఠం దక్కించుకోవాలంటున్న కూటమి శ్రేణులు

• ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చొరవ తీసుకోవాలని సూచన

ప్రజాశక్తి -పెందుర్తి : పెందుర్తి ఎంపిపిపై అవిశ్వాస తీర్మానంపై కూటమి పార్టీల నేతలు, ఎంపిటిసిలు మల్లగుల్లాలు పడుతున్నారు. వచ్చే ఎన్నికల నాటికి మండలంలోని ఆయా ప్రాదేశికాలు జివిఎంసిలో విలీన ప్రతిపాదన ఉండడంతో, చివరి సారిగా ఎంపిపి పీఠాన్ని టిడిపి కైవసం చేసుకుని తీరాలని భావిస్తున్నారు. ఏడాదైనా పదవీకాలం లేకపోవడమో, మరింకేదైనా కారణమో తెలియదుగానీ, జనసేనకు చెందిన స్థానిక ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఈ విషయంలో చొరవ చూపకపోవడంతో ఎంపిటిసిలంతా ఒకింత మనస్తాపంలో ఉన్నట్లు తెలుస్తోంది.

పెందుర్తి మండలంలో 15 పంచాయతీలు, తొమ్మిది ఎంపిటిసి స్థానాలుండగా, గడచిన స్థానిక ఎన్నికల్లో ఎనిమిది స్థానాల్లో గెలిచి, వైసిపి మండలాధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకుంది. ఎంపిపిగా మధుపాడు నాగమణిని ఎన్నుకున్నారు. ఎంపిటిసిల పదవీకాలం గతనెలతో నాలుగేళ్లు నిండిపోగా, ఇంకా ఏడాది కూడా ఉండే పరిస్థితి లేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. ఇటీవల కాలంలో రాజకీయంగా అనేక మార్పులు చేర్పులు చోటచేసుకున్నాయి.్ల మొదపాక ఎంపిటిసి బిజెపిలోనూ, సరిపల్లి ఎంపిటిసి జనసేనలోనూ, పెదగాడి ఎంపిటిసి టిడిపిలో చేరారు. రాంపురం ఎంపిటిసి జనసేనకు సానుకూలంగా ఉన్నట్లు చెబుతున్నారు. ఇక గుర్రంపాలెం స్థానంలో టిడిపి ఎంపిటిసి గెలుపొందారు. ఈలెక్కన ఐదుగురు ఎంపిటిసిలు కూటమి పార్టీకి సానుకూలంగా ఉన్న నేపథ్యంలో అవిశ్వాసానికి తగ్గ బలం కూటమికి ఉందని, ఎంపిపిపై అవిశ్వాసం పెట్టి, ఆ స్థానాన్ని అధిష్టించడానికి ఇదే మంచి సమయమని కూటమి నేతలు భావిస్తున్నారు. పెందుర్తి గ్రామీణ మండలంలోని పంచాయతీలన్నీ గ్రేటర్ విశాఖలో విలీనం కానుండ ండంతో, ఎంపిపి పీఠం సొంతం చేసుకోవాలంటే ఇదే ఆఖరి అవకాశమని భావిస్తున్నారు. జనసేన ఎమ్మెల్యేతో పాటు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చొరవ చూపితే ఎంపిపి పీఠం దక్కే అవకాశం ఉందని అంటున్నారు. దీనిపై ఒక్కసారి దృష్టి పెట్టాలని కూటమి శ్రేణులు కోరుతున్నాయి.

గ్రామ పంచాయతీలకు స్వచ్ఛాంధ్ర అవార్డులు

అవార్డు అందుకుంటున్న టి నగర పాలెం సర్పంచ్ ఛాయా గౌతమి, వేములవలస పంచాయతీ సర్పంచ్ కొండమ్మ

ప్రజాశక్తి- తగరపువలస : మండలంలోని టి నగరపాలెం గ్రామ పంచాయతీ స్వచ్ఛాంధ్ర అవార్డు వరించింది. సోమవారం విఎంఆర్‌డిఎ చిల్డ్రన్స్ ఎరీనా థియేటర్‌లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ నుంచి పంచాయతీ సర్పంచ్ పొట్నూరు ఛాయా గౌతమి, కార్యదర్శి అవార్డును స్వీకరించారు. టి నగరపాలెం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు వేద సత్యనారాయణ ఉత్తమ గ్రీన్ అంబాసిడర్ కేటగిరీ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో డిపిఒ ఎం శ్రీనివాసరావు, స్థానిక ఇఒపిఆర్‌డి కె రమేష్‌నాయుడు ఉన్నారు.

మూడో స్థానంలో వేములవలస పంచాయతీ

ఆనందపురం : స్వచ్ఛాంధ్ర అమలులో మూడోస్థానంలో నిలిచిన ఆనందపురం మండలంవేములవలస గ్రామపంచాయతీ సర్పంచ్ లంక కొండమ్మ సోమవారం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ నుంచి అవార్డును స్వీకరించారు. ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, డిపిఒ శ్రీనివాసరావు, స్వచ్ఛంధ్ర డైరెక్టర్ నాగలక్ష్మి సమక్షంలో అవార్డును అందుకోగా, వేములవలస పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ నాయుడు ఉన్నారు.

చిరు వర్తకులను వేధించొద్దు

జెడ్‌సికి వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి-మధురవాడ : తోపుడు బళ్ల కార్మికులపై జివిఎంసి దాడులు, వేధింపులు ఆపాలని సిఐటియు అనుబంధ తోపుడుబండ్ల చిల్లర వర్తికుల సంఘం నేతలు కోరారు. సోమవారం మధురవాడ జోనల్ కార్యాలయంలో పిజిఆర్‌ఎస్‌లో జోనల్ కమిషనర్ కె కనకమహాలక్షికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇబ్బంది లేకుండా ఉన్న స్థలంలో తోపుడుబళ్లను పెట్టుకొని జీవనం సాగిస్తున్న చిరువర్తకులను జివిఎంసి రెండో జోన్ అధికారులు, సచివాలయం కార్యదర్శులు వచ్చి హెచ్చరించడం అన్యాయమన్నారు. చిరు వర్తకులకు హాకర్ జోన్లు కేటాయించే వరకు యథావిధిగా వ్యాపారాలు చేసుకునేందుకు అనుమతిస్తామన్న మాటను నిలబెట్టుకోవాలన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిఐటియు నాయకులు పి రాజ్‌కుమార్, ఎన్ ఆదినారాయణ, పి.వరలక్ష్మి, ధనుంజయ రావు, చిరువర్తకులు పాల్గొన్నారు.

చిరు వర్తకుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి- వేపగుంట : హాకర్ జోన్ ఏర్పాటు వరకు జివిఎంసి యంత్రాంగం వేధింపులు, దుకాణాల తొలగింపు నుంచి కాపాడి, యథావిధిగా వ్యాపారాలు చేసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని 93,94 వార్డు కమిటీల నాయకులు వ్యాపారులు కోరారు. సోమవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, జివిఎంసి ఫ్లోర్‌లీడర్ ఎజె.స్టాలిన్‌కు ముత్యమాంబ చిరు వ్యాపారుల సంఘం వినతి పత్రం సమర్పించారు. రామకృష్ణకు చిరువర్తకుల సమస్యలను సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తికి వివరించగా, సానుకూలంగా స్పందించి ప్రభుత్వ అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

టిడిపి కార్యకర్త కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీ శ్రీభరత్

ప్రజాశక్తి-సీతమ్మధార: విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన జివిఎంసి 55వ వార్డు కంచరపాలేనికి చెందిన టిడిపి కార్యకర్త ఈశ్వరరావు కుటుంబాన్ని సోమవారం ఎంపీ ఎం.శ్రీభరత్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైన సాయం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సునీల్ అగర్వాల్, వార్డు టిడిపి అధ్యక్షుడు రంజిత్, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు 11న ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్రం, రసాయన శాస్త్రం బోధించుటకు అతిథి అధ్యాపకుల పోస్టులకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేఖ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు అభ్యర్థులు ఆయా సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులు, నెట్ లేదా సెట్, పిహెచ్‌డి అర్హత కలిగి ఉండాలని సూచించారు. ఆసక్తిగల అభ్యర్థులు అర్హత సర్టిఫికెట్ల తో ఈనెల 10న ఉదయం 11 గంటలకు కళాశాలకు హాజరు కావాలని సూచించారు.

బినామీ పేర్లతో రుణాలపై మహిళల ఆందోళన

- రెండేళ్లుగా సమస్య పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం
- సిఐ హామీతో శాంతించిన బాధితులు

ప్రజాశక్తి-చోడవరం

బ్యాంక్ అధికారులు, వెలుగు సిబ్బంది అవినీతి వల్ల 20 మంది మహిళలు రెండేళ్లుగా రుణాలకు నోచుకోలేదు. బినామీ పేర్లతో రుణాలు డ్రా చేసుకున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం గోవాడ స్టేట్ బ్యాంక్ ముందు ఆందోళన చేపట్టారు. బ్యాంకు తాళాలు తీయడానికి వీలులేదంటూ బ్యాంకు ముందు బైఠాయించారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో బ్యాంక్ అధికారులు పోలీసులు ఆశ్రయించారు. చోడవరం సిఐ అప్పలరాజు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు. మండలంలో సింహాద్రిపురం గ్రామానికి చెందిన శ్రీరామ, సిద్ధి వినాయక డ్వాక్రా గ్రూపులకు చెందిన 20 మంది మహిళల పేరు మీద 2024 ఫిబ్రవరి నెలలో వారికి తెలియకుండానే 10 లక్షల రూపాయల రుణాన్ని బ్యాంక్ అధికారులు డ్రా చేశారు. ఈ విషయం తెలియక అదే ఏడాది మార్చి నెలలో మహిళలు డ్వాక్రా రుణం పొందేందుకు బ్యాంకుకు వెళ్లగా మీ పేరు మీద రుణం ఉందని, ప్రస్తుతం ఆ రుణాన్ని తీరిస్తే తప్ప కొత్త రుణం వీలు కాదని చెప్పడంతో అప్పట్లో మహిళలు ఆందోళన నిర్వహించారు. అధికారులు చుట్టూ తిరిగి తాము రుణం తీసుకోలేదని, అయినా తమ పేరున ఎవరు రుణం తీసుకున్నారో విచారణ జరిపి వారిని శిక్షించి తమకు ఎటువంటి రుణం లేనట్లుగా ఎన్ఓసి ఇవ్వాలని బ్యాంక్ అధికారులను డిమాండ్ చేశారు. అయినా నేటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో పాటు

గోవాడ స్టేట్ బ్యాంకు ఎదుట బైఠాయించిన బాధిత మహిళలు

వారికి రెండేళ్లగా ఏ బ్యాంకులోనూ రుణం ఇవ్వలేదు. దీంతో సోమవారం బ్యాంకు ఎదుట ఆందోళన చేపట్టారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని తమకు రుణాలు లేనట్లు సర్టిఫికెట్ ఇవ్వాలని, సీజ్ చేసిన తమ అకౌంటులను తెరవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురానికి చెందిన గ్రామ పెద్దలతో పాటు మహిళలు పాల్గొన్నారు.

పైపులైన్‌కు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

వంతెనపై పైపులైన్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-వద్దాది : బుచ్చెయ్యపేట మండలం వద్దాది వంతెనపై తాగునీరు వృథాగా పోతున్న పైపు లైన్‌కు పంచాయతీ అధికారులు మరమ్మతులు చేపట్టారు. 'నీటి వృథాను పట్టించుకోరా?' శీర్షికన ప్రజాశక్తి పత్రికలో సోమవారం ప్రచురించిన వార్తకు పంచాయతీ అధికారులు స్పందించారు. సోమవారం ఉదయం పంచాయతీ సిబ్బంది పైపు లైన్ లీకేజ్ వద్ద వెల్డింగ్ చేయించి నీరు పోకుండా చేశారు. దీంతో వద్దాది జంక్షన్ కొత్తూరు ప్రజలకు తాగునీరు అందుతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

పిజిఆర్ఎస్‌కు 188 అర్జీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు ప్రజలను నేరుగా 188 అర్జీలు స్వీకరించారు. ఇందులో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 90, పంచాయతీరాజ్ 29 ఉన్నాయి. కార్యక్రమంలో ఎస్ఎటిటి, ఏపిఐఐసి ప్రత్యేక ఉప కలెక్టర్లు రామమణి, అనిత, డిఇఒ గిడ్డి అప్పారావునాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, డిఆర్‌డిఎ, గృహనిర్మాణ, డ్వామా, మెప్మా పీడీలు శచీదేవి, శ్రీనివాస్, పూర్ణిమ దేవి, కె సరోజినీ, డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుధీర్ పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో 52 ఫిర్యాదులు

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రజల నుండి 52 ఫిర్యాదులను స్వీకరించారు. అత్యధికంగా భూ తగాదాలకు సంబంధించి 32 అర్జీలు వచ్చాయి. ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్సైలు మల్లేశ్వరరావు, వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు వింటున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

వైఎస్.జగన్ పర్యటనకు ఏర్పాట్లు పరిశీలన

ఏర్పాట్లు పరిశీలిస్తున్న అమర్‌నాథ్, డిఎస్‌పి శ్రీనివాస్ తదితరులు

ప్రజాశక్తి-కోటవురట్ల : మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈనెల 9న పర్యటనకు సంబంధించి ఏర్పాట్లును మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ సోమవారం నర్సీపట్నం డిఎస్‌పి శ్రీనివాస్, రూరల్ సిఐ రేవతమ్మతో కలిసి పరిశీలించారు. మాకవరపాలెం మండలం భీమబోయినపాలెం వద్ద మధ్య నిర్మాణం ఆగిపోయిన వైద్య కళాశాలను జగన్ సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజీ వద్ద ఏర్పాటు చేయనున్న సభ స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ 9న జగన్ పర్యటన షెడ్యూలు ప్రభుత్వ అనుమతుల మేరకే నిర్వహిస్తామని, రోడ్ షోనా, లేక బహిరంగ సభ అనేది నిర్ణయించాల్సి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కించుమండకు రోడ్డు సౌకర్యం కల్పించాలని వినతి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని గర్సింగి పంచాయతీ పరిధి కించుమండ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ పిజిఆర్ఎస్‌లో ఆ గ్రామ గిరిజనులు సోమవారం వినతి పత్రం సమర్పించారు. వీరికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి బిటి దొర మద్దతు పాల్గొని మాట్లాడారు. తరతరాలుగా గిరిజనులు కించుమండ గ్రామంలో నివసిస్తున్నారని, ప్రభుత్వం వారిని గుర్తించి మంచి నీళ్లు, కరెంటు, ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఆ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని అనేక సార్లు ఆందోళన చేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా నేటికీ సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. చిన్న పిల్లలు పాఠశాలకు, వృద్ధులు, స్త్రీలు ఆసుపత్రులకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గర్భిణులకు డోలి మోతలు తప్పడం లేదన్నారు. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారని, కాని నేటికీ కార్యరూపం దాల్చలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా గిరిజనుల కష్టాలను అర్థం చేసుకొని వెంటనే ప్రభుత్వ రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు రాజు, కంచర గంగరాజు, కంచరి శ్రీను, గంగరాజు, కాగల దేముడు, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నేతలు, గిరిజనులు

పిడుగులతో విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలో ఆదివారం రాత్రి భారీ శబ్దాలు ఉరుములతో పిడుగులు పడటంతో విద్యుత్ పరికరాలు దెబ్బతిని విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది. దిబ్బపాలెం ఫీడర్లో ఇన్సులేటర్లు కాలిపోయి బ్రేక్ డౌన్ అయింది. చెట్టు కొమ్మలు విరిగి వైర్లుపై పడటం తో స్తంభాలు దెబ్బతిన్నాయి. 11కెవి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉరుములకు దుప్పుతూరు చెరువు ఎదురుగా విద్యుత్ ఎస్ఎస్ 3/100 కెవి హెచ్‌టి లైన్ బుస్సులు దెబ్బతున్నాయి. వెంటనే అచ్యుతాపురం ఎలక్ట్రికల్ ఏఈ ఎం.శ్రీనివాస్ స్పందించి తన సిబ్బందితో రాత్రి సమయంలోనే విద్యుత్తు లైన్లు మరమ్మలకు గురైన వాటిని సరి చేశారు. వైర్లు పై పడిన కొమ్మలను చెట్లను నరికి తొలగించారు. రాత్రంతా పనిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. విద్యుత్ సిబ్బంది పనితీరును వినియోగదారులు అభినందించారు.

విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్న సిబ్బంది

పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ గణేష్

సెపక్ తక్రా పోటీలకు క్రైట్స్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-అచ్యుతాపురం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన పోటీలలో క్రైట్స్ విద్యా విహార్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న డి.శరణ్య జాతీయస్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ రెడ్డి గణేష్ తెలిపారు. జాతీయస్థాయి పోటీలు ఈ నెల 14 వరకు రాంచీలో జరుగుతాయని పేర్కొన్నారు. అలాగే ఈ 24న విజయవాడలో జరుగు రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు 9వ తరగతి చదువుతున్న వి సందీప్ ఎంపికైనట్లు తెలిపారు. అండర్ 14 విభాగంలో కే సాహితీ విశాఖపట్నంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్కేటింగ్ పోటీల్లో స్టేట్ మీట్‌కు ఎంపికయ్యారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : గ్రామాల అభివృద్ధిపై అధికారులు దృష్టి సారించాలని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. అచ్యుతాపురంలోని తన నివాసంలో సోమవారం ఆయన నియోజకవర్గస్థాయి అధికారులతో అభివృద్ధిపై సమీక్షా సమావేశ నిర్వహించారు. శాఖల వారీగా అధికారులతో సమీక్షించారు. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వాటి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నివారణ పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని సూచించారు. మండల పరిధిలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు నేర నియంత్రణ, అతివేగంగా వాహనాలు నడిపే వారిపై దృష్టి సారించాలని పోలీసులకు సూచించారు.

13న ధర్నాలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : వైద్య ఆరోగ్యశాఖలోని కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 13న జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోన లక్ష్మణ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పంట నమోదు ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని మారేపల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో పంట నమోదు కార్యక్రమాన్ని సోమవారం మండల వ్యవసాయ అధికారి ఎల్వై కాంతమ్మ పరిశీలించారు. స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకురాలు రామాంజిలిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుకు ఎన్ని సర్వే నెంబర్లు ఉన్న అన్ని సర్వే నెంబర్లని ఆన్లైన్‌లో ఏ పంట వేశారో అన్నది చూసి పంట నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

రాజు వైద్య ఖర్చులకు ఎంవిఆర్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డన జిల్లా వైసిపి బూత్ అధ్యక్షులు గైపూరు రాజు స్థానిక సత్యదేవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) సోమవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని రాజుకు అందజేశారు. ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. సందర్భంగా గైపూరిరాజు ఎంవిఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

గైపూరు రాజును పరామర్శిస్తున్న ఎంవిఆర్

వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయొద్దు

మండల పరిషత్ సమావేశంలో తీర్మానం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి గొర్లి సూరిబాబు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటుపరం చేయొద్దంటూ అనకాపల్లి మండల పరిషత్ సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కొత్త మెడికల్ కాలేజీల పట్ల ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న విధానం సరికాదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను నిర్మించి నిర్వహించాలని సభ్యులు డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి గొర్లి సూరిబాబు అధ్యక్షతన సోమవారం జరిగింది. జల్ జీవన్ మిషన్ పనులు నత్తనడక సాగుతుండడంపై సభ్యులు అసంతృప్తి వెళ్లగక్కారు. తుమ్మపాల, కొత్తూరు, గొలగం, బట్లపూడి, సిహెచ్ అగ్రహారం, కుంచంగి, బగులువాడలో ఒక ప్రాంతానికి కూడా తాగునీరు అందించలేకపోయారని నిలదీశారు. డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో అసలు పనులు ప్రారంభించలేదన్నారు. సంబంధిత అధికారులను ఎంపిపి గొర్లి సూరిబాబు వివరణ కోరగా డిఈ ప్రసాద్ చాలా చోట్ల పనులు ప్రారంభించామని వాటిని వేగవంతం చేస్తున్నామని చెప్పారు. 18 నెలలుగా ప్రభుత్వం నిధులు రిలీజ్ చేయకపోవడంతో చాలా పనులు ఆగిపోయాయని ఎంపిపి అసంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు మాట్లాడుతూ అధికారులు గ్రామాల పర్యటనకు వచ్చేటప్పుడు కనీసం గ్రామ ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రీ సర్వే సమస్యలతో పాటు పలు రెవెన్యూ శాఖ సమస్యలపై సభ్యులు ప్రశ్నించారు. రెవెన్యూ పరమైన సమస్యలను తమ వద్దకు తీసుకువస్తే సరి చేస్తామని తహసీల్దార్ శాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు విల్లూరి సూరికల, ఐతా ఆనంద రామ్, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీరాజ్ డిఇ వేణుగోపాల్, ఎంపిడిఓ ఆశాజ్యోతి, ఏవో రాము, గ్రామ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న పీలా గోవింద

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం తీడ, తాళ్ళపాలెం, నర్సింగబిల్లి గ్రామాలలో సోమవారం సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ పంపిణీ చేశారు. తీడ గ్రామానికి చెందిన యడ్ల వెంకట రమణకు రూ.1,01,800, తాళ్ళపాలెం గ్రామానికి చెందిన పండూరి గౌరీకి రూ.25 వేలు, కొట్టె నాగరాజుకు రూ.50,400, నర్సింగబిల్లి గ్రామానికి చెందిన భీమిని రవికి రూ.25 వేలు సీఎం సహాయ నిధి చెక్కులను వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొంతిని శ్రీనివాసరావు, కాయల మురళి, సిదిరెడ్డి శ్రీను, నైనంశెట్టి రమణరావు, కలగ సోమేశ్వరరావు, చిరికి సన్యాసి నాయుడు, షేక్ దర్గా, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి స్టేట్ ఇసి మెంబర్‌గా చెంగల

ప్రజాశక్తి-పాయకరావుపేట : వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఇసి) మెంబరుగా పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావును ఆ పార్టీ అధిష్టానం నియమించింది. చెంగల వెంకట్రావు గతంలో వరుసగా పదేళ్లపాటు పాయకరావుపేట ఎమ్మెల్యేగా పని చేశారు. చెంగలకు పార్టీలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరుగా పదవి దక్కడంపట్ల నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చెంగల మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసిపి బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు.

మొల్లమాంబ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-కోటవురట్ల : మండల కేంద్రంలోని కుమ్మర వీధి ప్రాంతంలో ఏర్పాటు చేసిన కవయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శాలివాహన జిల్లా డైరెక్టర్ విజయ కుమారి మాట్లాడుతూ కవయిత్రి మొల్లమాంబ రచనలు స్మరించుకోవాలన్నారు. విగ్రహ దాతలు జానకి శ్రీను, జానకి హరిబాబు మాట్లాడుతూ మొల్లమాంబ సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులోకి అనువదించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పొన్నాడ అప్పలకొండ, మాజీ సర్పంచ్ దాసరి వెంకటరావు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-కె.కోటపాడు : శ్రీసత్యసాయి సేవా సంస్థ, పూజిత ఐ క్లినిక్ ఆధ్వర్యాన మండల కేంద్రంలో కె.కోటపాడులో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ ఆప్తాలజిస్ట్ ఆర్.దుర్గాభవాని 50 మంది కంటి రోగులను పరీక్షించారు. వీరిలో 37మందిని శస్త్ర చికిత్స నిమిత్తం బస్సులో శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన కంటి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్ సిహెచ్ అశ్విని కుమార్, సిబ్బంది విజయ కుమారి పాల్గొన్నారు.

పొట్నూరి ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని వంగలి గ్రామానికి చెందిన పొట్నూరి ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. ఉత్తరాంధ్రలో ప్రసాద్ తాసుబెల్లి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా నేత్రవైద్యం, రక్తదానం సేవలను విరివిగా అందిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి అమెరికా టెక్సస్‌కు చెందిన డేస్ స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ వారు ఈ నెల 6న సోమవారం గౌరవ డాక్టరేట్‌ను హైదరాబాద్ లకడికపూల్‌లో ఎఫ్‌టిసిసిఐ ఆడిటోరియంలో పొట్నూరి ప్రసాద్‌కు ప్రదానం చేశారు. ఈ మేరకు ప్రసాద్ తల్లిదండ్రులు పొట్నూరి అప్పారావు కనకమ్మ, భార్య నాగమణి, మిత్రబృందం హర్షం వ్యక్తం చేశారు.

గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న పొట్నూరి ప్రసాద్

దేవాలయ భూముల ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక దేవుని గుమ్మం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉపాలయాల భూముల ఆక్రమణపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఈవో మురళీకృష్ణ తెలిపారు. సత్యనారాయణ స్వామి, సీతారామచంద్రస్వామి ఉపాలయాల ధూపదీప నైవేద్యం, అర్చకుల భృతి నిమిత్తం చింతావారి వీధి డిపోగా పిలవబడే 60 సెంట్లు స్థలం కొన్నేళ్ల కిందట వేదుల చేనులు అనే వ్యక్తి దానంగా ఇచ్చారు. సదరు భూమిని అర్చకులు సాగు చేస్తూ ధూపదీప నైవేద్యాలు నిర్వహించేవారు. ఈ క్రమంలో చింత రామ్మూర్తి అనే వ్యక్తి 33 సంవత్సరాల లీజుకు సదరు భూమిని తీసుకొని దానిలో కొంత భూమిని ఇద్దరు వ్యాపారులకు అద్దెకు ఇచ్చాడు. ఈ క్రమంలో చింతా రామ్మూర్తి తన పేర తప్పుడు డాక్యుమెంట్లు చేయించుకుని రాజమండ్రి యూనియన్ బ్యాంకు శాఖలో లక్షల రూపాయలు రుణం తీసుకుని చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు 2017లో అప్పటి ఉమ్మడి విశాఖ కలెక్టర్ అనుమతితో భూమిని స్వాధీనం చేసుకోవడానికి వచ్చారు. అప్పటి ఆలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ధర్మకర్తలు అప్పటి శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన కలెక్టర్‌తో మాట్లాడి వాస్తవ పరిస్థితులు తెలియజేసి ఆ భూమి ఉపాలయాలకు చెందిందిగా నిర్ధారించుకొని కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయించారు. ఆ స్థలాన్ని ఖాళీ చేయాలని దేవాదాయ శాఖ కోర్టులో కేసు వేసినా చింత రామ్మూర్తి భూమిని ఖాళీ చేయకుండా తిష్ట వేసి కూర్చున్నారు. ఈ స్థలంలో కొంతమంది కబ్జాదారులు ప్రవేశించి అక్రమ నిర్మాణాలు చేస్తుండడంతో ఈవో మురళీకృష్ణ స్పందించి నిర్మాణాలు ఆపాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే రాత్రికి రాత్రే ఆక్రమణదారులు రేకుల షెడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఈ స్థలం ఉపాలయాలకు చెందిందిగా సెప్టెంబర్ 26న ఏర్పాటు చేసిన బోర్డును సైతం అక్రమదారులు తొలగించారు. అంతేకాక ఈవో మురళీకృష్ణపై దాడికి ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్రమ నిర్మాణాలను ఆలయ మాజీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, సకల గోవిందరావు, తిమ్మాపాత్రుని చక్రవర్తి అడ్డుకున్నారు. అక్రమ దారులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుతో పాటు, కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినట్టు ఈవో మురళీకృష్ణ తెలిపారు.

చికిత్స పొందుతున్న డిజిటల్ అసిస్టెంట్ దేవ

బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న డిజిటల్ అసిస్టెంట్

- ఆర్థిక సాయం కోసం తల్లిదండ్రుల వేడుకోలు

ప్రజాశక్తి-కోటవురట్ల : మాకవరపాలెం మండలం తామరం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ పెబ్బిలి దేవ గడిచిన మూడు నెలలుగా బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా కోటవురట్ల నుంచి మాకవరపాలెం మండలం తామరం సచివాలయానికి బదిలీపై వచ్చిన దేవ విధుల్లో చేరిన వారం రోజుల్లోనే బ్రెయిన్ ట్యూమర్ గుర్తై కేజీహెచ్‌లో చికిత్స పొందారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నై న్యూరో ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. సామాన్య మధ్యతరగతి కుటుంబం కావడంతో వీరి తల్లిదండ్రులు ప్రభుత్వ, ప్రజల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. మానవత్వంతో తమ కుమారుని చికిత్సకు సహాయం చేయాలని తల్లిదండ్రులు పెబ్బిలి సూరిబాబు, వేణు లక్ష్మీ వేడుకుంటున్నారు. 95534 51207, 96036 91632 నెంబర్లకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతున్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

ప్రజాశక్తి-కె.కోటపాడు : అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పరిశుభ్రతతో కూడిన పోషకాహారంతో పాటు క్రమశిక్షణ నేర్పించవలసిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో 8వ పోషణ మాసోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేష్, ఎంపీడీవో సాంబశివరావు, తహసీల్దార్ భుజంగరావు, సర్పంచ్ ఎర్రంశెట్టి భవాని, టిడిపి నాయకులు దోకల నరసింహమూర్తి, పూడి నారాయణమూర్తి, కన్నూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల : గర్భిణీ స్త్రీలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని టిడిపి జిల్లా కార్యదర్శి కాశీనాయుడు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన శ్రీమంతం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పోషకాహారం స్టాల్స్ పరిశీలించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సత్య సుజాత, అంగన్వాడీ కార్యకర్తల పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దేవరాపల్లి అంబేద్కర్ యూత్ సంఘం, మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షులు కాటపల్లి అప్పారావు సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జీడీ నెల్లూరు నియోజకవర్గం, వెదరుకుప్పం మండలం, దేవళం పేటలో గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చడం దుర్మార్గమన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-యస్.రాయవరం : మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్య పనులు అమలు జరుగుతున్న తీరును డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ సోమవారం పరిశీలించారు. మండలంలోని చిలుగుమ్మూరు, రామయ్యపట్నం పంచాయతీల్లో చెత్తనుండి సంపద తయారు చేసే కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఒరిగిన విద్యుత్ స్తంభాలు

భయాందోళనలో గంటి కొర్లం గ్రామస్తులు

ఒరిగి పోయిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం గంటికొర్లం గ్రామంలో విద్యుత్ స్తంభాలు నేల చూపులు చూస్తున్నాయి. ఎప్పుడు పడిపోతాయో తెలియని పరిస్థితుల్లో ఉన్నాయి. గ్రామంలో శ్మశాన వాటికకి వెళ్లే దారిలో సుమారు ఐదు విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి పడిపోయే స్థితిలో ఉన్నాయి. అయినా విద్యుత్ అధికారులు పట్టించుకోలేని పరిస్థితి నెలకొంది. స్మశాన వాటిక వద్దకు వచ్చేవాళ్ళు, ఆ పక్కనుండి పొలాలకి వెళ్లే రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల అడప దడపా పడిన వర్షాలకు నేలంతా మెత్తబడి ఉండటంతో స్తంభాలు పూర్తిగా వంగి దర్శనమిస్తున్నాయి. రైతులు పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వాలిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

బల్క్ డ్రగ్‌ను నిలిపి వేసే వరకూ పోరాటం

-23వ రోజుకు మత్స్యకారులు రిలే దీక్షలు

ఆందోళన చేస్తున్న మత్స్యకారులు, నాయకులు

ప్రజాశక్తి -నక్కపల్లి: బల్క్ డ్రగ్ పార్క్ నిలుపుదల చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని మత్స్యకారులు స్పష్టం చేశారు. మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే దీక్షలు సోమవారం నాటికి 23వ రోజుకు చేరింది. మత్స్యకారుల పోరాటానికి వైసిపి నేత వీసం రామకృష్ణ, వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి సంఘీభావం తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. బల్క్ డ్రగ్ ను వ్యతిరేకిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మత్స్యకారుల జీవన విధానానికి, ఉపాధిని దెబ్బతీసే బల్క్ డ్రగ్‌ను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. బల్క్ డ్రగ్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు 23 రోజుల నుండి శాంతియుతంగా ఆందోళన చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి బల్క్ డ్రగ్‌ను రద్దు చేయాలన్నారు. బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే మత్స్యకారులు ఉనికికే ప్రమాదం వాటిల్లుతుందన్నారు. ఇప్పటికే పరిశ్రమలు వ్యర్థాలు సముద్రంలో కలవడం వల్ల మత్స్య సంపద నశించి పోవడంతో మత్స్యకారులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే మత్స్యకారులు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొంది బాబ్జి, ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావు, వైసిపి నాయకులు తళ్ల భార్గవ్, మత్స్యకార నాయకులు ఎరిపిల్లి నాగేష్, పిక్కీ తాతీలు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం ను సత్కరిస్తున్న గ్రామ పెద్దలు

ఉపాధ్యాయులకు ఘన సత్కారం

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలో ఉద్దండపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన డి సత్యారావు, ఉపాధ్యాయులు మనోజ్ కుమార్, సూర్య విష్ణు, వెంకటేశ్వరరావు, డైమండ్ ఇటీవల బదిలీ అయ్యారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగన్న దొర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి బదిలీ అయిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. వారు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

యూరియా అందజేస్తున్న నాయకులు

రైతులకు యూరియా పంపిణీ

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలో పెదతీనార్ల, చినతీనార్ల రైతు సేవా కేంద్రంలో సోమవారం సర్పంచ్ ముసలయ్య, ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు, కూటమి నాయకులు కూరందాసు అప్పలరాజు చేతుల మీదుగా రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవుడు, నూకరాజు, శ్రీను, గోవిందు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సకాలంలో రైతులు రుణాలు చెల్లించాలి

పిఎసిఎస్ ఛైర్మన్ రాజు

చెక్కుల పంపిణీ చేస్తున్న రాజు

ప్రజాశక్తి-కొత్తకోట: కొత్తకోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్య రైతులకు అండగా ఉంటుందని ఛైర్ పర్సన్ పివిఎస్ఎన్ రాజు తెలిపారు. సంఘం పరిధిలో ఇటీవల మృతి చెందిన గోలగాన అప్పలనాయుడు, సోమిరెడ్డి రాజు, గోకాడ దేవుడు లకు మంజూరైన ఇన్సూరెన్స్ చెక్కులను వారి కుటుంబీకులకు సోమవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సంఘం పురోభివృద్ధిబాటలో పయనిస్తోందన్నారు. సంఘం ద్వారా పలు రకాల వ్యవసాయ, వ్యవసా యేతర రుణాలు అందిస్తున్నామని, దీన్ని సభ్య రైతులు సద్వినియోగం పరచుకోవాలని కోరారు. సంఘ సభ్యులు సాధారణ మృతి చెందిన రైతులకు రూ. 30 వేలు అందిస్తుందని, గొలగాన అప్పలనా యుడు ప్రమాదవశాత్తు మరణించడంతో ప్రమాద భీమా క్రింద, మరో రూ 2 లక్షలు అదనంగా వస్తుందన్నారు. ప్రతి రైతు తాము తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి పొందాలని ఆయన కోరారు. బంగారు ఆభరణాలపై కూడా రుణాలు తక్కువ వడ్డీకే అరగంటలో రుణం అందేలా చర్యలు చేపట్టామని ఛైర్ పర్సన్ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సంఘం సి ఈ వో గుర్రాల రఘు, సిబ్బంది ఎస్. రాజారావు, కోట రమణ తదితరులు పాల్గొన్నారు.

రద్దీగా ఉన్న నర్సీపట్నం బస్ కాంప్లెక్స్

బస్సులు కిటకిట

ప్రజాశక్తి-నర్సీపట్నం: దసరా సెలవులు ముగిసి విధులకు హాజరవుతున్న ఉద్యోగులతో పాటు పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు, ఇతరు ప్రయాణికులతో సోమవారం బస్సులు బస్ స్టేషన్ల వద్ద కిటకట లాడాయి. నర్సీపట్నం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు నర్సీపట్నం నాన్‌స్టాప్ టిక్కెట్ల కోసం బారులు తిరారు. బస్సులు వేలకు రాకపోవడంతో పాటు ప్రయాణికులకు సరిపడా బస్సులు లేక ఇబ్బందులు పడ్డారు, ప్రధానంగా విశాఖపట్నం, అనకాపల్లి, తుని చింతపల్లి, చోడవరం సహా వివిధ ప్రాంతాలకువెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విశాఖ నుంచి నర్సీపట్నం వచ్చే బస్సులు తాళ్లపాలెం వద్ద సంత కారణంగా ట్రాఫిక్ జామ్ అయిపోవడంతో అనుకున్న సమయంలో బస్సులు రాలేదని పలువురు తెలిపారు.

కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న బస్‌ను ఎక్కుతున్న ప్రయాణీకులు

సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-రోలుగుంట: రోలుగుంట ఏపిటిఎఫ్ యూనిట్ సభ్యులు మండలంలో అన్ని హైస్కూల్‌ను సందర్శించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యసలు సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.వెంకటపతిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు పి.అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు డి.నూకరాజు, జిల్లా కార్యదర్శి ఆర్‌విఎస్ఆర్.శర్మ, మండల అధ్యక్షులు పి.రమణ, ప్రధాన కార్యదర్శి కె.అశోక్‌సంపత్, మండల ఉపాధ్యక్షులు బి.రాము, ఎస్‌వి.ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

పర్యవేక్షిస్తున్న ఎంఈఓ నరేష్

ప్రజాశక్తి-నక్కపల్లి: ప్రభుత్వ ఆదేశాల మేరకు జీఎస్టీ అమలు,ఆర్థిక సంస్కరణల పై అవగాహన వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. పలు పాఠశాలల నుండి ఉత్సాహంగా పలువురు విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఎంఈఓ నరేష్ ఈ పోటీలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి.విజయ ఉపాధ్యా యులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, టి.వి రమణ, ఎ.సత్యవతి, వరలక్ష్మి శేషగిరిరావు,డి.శ్రీనివాసరావు,నాయుడు, మోహన్ పాల్గొన్నారు.

ఇకెవైసిని త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి -రావికమతం: ఉపాధి హామీ సిబ్బంది ఈకేవైసీని పూర్తి చేయాలని అనకాపల్లి ఏపిడి మణికుమార్ సూచించారు. రావికమతం మండల ఉపాధి హామీ ఏపీవో, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామస్థాయి ఫీల్డ్ అసిస్టెంట్లతో గూగుల్ మీట్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏపిడి మణికుమార్ మాట్లాడుతూ మండలంలో 24,850 మంది ఉపాధి శ్రామికులకు ఈకేవైసీ చేయవలసి ఉందన్నారు. గత రెండు రోజులుగా సిబ్బంది గ్రామస్థాయిలో ఈకేవైసీ పనుల్లో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. ఈ కేవైసీ చేయడంతో బినామీ మస్టర్లు, ఎటువంటి తప్పు తడకలు జరగకుండా ఇది ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పలుచోట్ల గ్రామసభలు

గొలుగొండలో మాట్లాడుతున్న సర్పంచ్

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో ఏఎల్.పురం, కొత్తమల్లంపేట, గొలుగొండ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సభల్లో పారిశుద్యం, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, ఉపాధి తదితర వాటిపై చర్చించారు. అవసరమైన ప్రతిపాదనలు తయారు చేశారు. వర్షాకాలం కావడంతో ముఖ్యంగా పారిశుద్య పనులపై చర్చించారు. అవసరమైన చోట డ్రైనేజీ ఏర్పాటు చేయాలనే విషయంపై తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎల్.పురం సర్పంచ్ లోచల సుజాత, గొలుగొండ సర్పంచ్ కసిపల్లి అప్పారావు, కొత్తమల్లంపేట సర్పంచ్ పోలిరెడ్డి రాజుబాబు, చోద్యం పిఎసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, రమణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

పద్మనాభం : లబ్ధిదారులు గృహనిర్మాణాలను వేగవంతం చేసి గడువులోగా పూర్తిచేసుకోవాలని ఎంపిడిఒ కె.రూపేష్ సూచించారు. సోమవారం మండలంలోని కృష్ణాపురం గ్రామంలోని హౌసింగ్ లేఅవుట్‌లోని గృహ నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం సచివాలయ ప్రాంగణలో గ్రామసభలో మాట్లాడుతూ, గ్రామంలో 249 ఇళ్లు మంజూరుకాగా, వాటిల్లో కేవలం 107 ఇళ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయయని, వివిధ దశల్లో ఉన్న మిగతా ఇళ్లను కూడా వచ్చే మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. గడువులోగా పూర్తి చేయని ఇళ్లకు ప్రభుత్వం బిల్లులు ఇవ్వదని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలోని పారిశుధ్య పనులను పరిశీలించారు. దుకాణదారులు, గ్రామస్తులకు సూచనలు చేశారు.

పిడుగు పడి పాడి పశువులు మృతి

మృతి చెందిన పాడిపశువులు

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలో రాజయ్యపేటలో ఆదివారం రాత్రి పిడుగు పడి రెండు పాడి పశువులు మృత్యువాత పడ్డాయి. ఆదివారం రాత్రి ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. గ్రామానికి చెందిన మైలపల్లి బైరాగి స్వామికి చెందిన రెండు పాడిపశువులపై పిడుగు పడటంతో పశువులు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. పాడి పశువుల మృతితో రైతు బైరాగి స్వామి తీవ్ర ఆవేదన వెలిబుచ్చాడు. రెండు పాడి పశువులు లక్షా 70 వేలకు కొనుగోలు చేసానని, పాలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నామన్నాడు. ఉపాధి కోల్పోయానని ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి- నక్కపల్లి:నక్కపల్లిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ను పోలీసులు అడ్డుకున్నారు. మత్స్యకార గ్రామమైన రాజయ్యపేట లో బల్క్ డ్రగ్ ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే దీక్షలకు సంఘీభావం తెలిపేందుకు రామకృష్ణ వస్తుండగా నక్కపల్లి లో

కారును అడ్డగించిన పోలీసులు

సిఐలు కుమారస్వామి, రామకృష్ణ అడ్డగించారు. నాయకులు అందరూ అక్కడికి వెళ్తే ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని, తమ వాహనం ఎక్కితే అక్కడికి తీసుకెళ్తామని సిఐలు అతనితో చెప్పి, సిఐ తన జీపులో ఎక్కించుకొని ఉపమాక వరకు తీసుకువచ్చి ఆందోళన శిబిరానికి తీసుకు వెళ్లకుండా దారి మళ్లించే ప్రయత్నం చేశారు. దీంతో సిపిఐ నాయకులు ఉపమాకలో పోలీసు వాహనాన్ని అడ్డగించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విలేకరులతో మాట్లాడారు. పోలీసులు ఓవరాక్షన్ చేస్తున్నారని, సెక్షన్ 30 అమలులో ఉందని చెప్పి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. బల్క్ డ్రగ్ ను వ్యతిరేకిస్తూ మత్స్యకారుల దీక్షా శిబిరాన్ని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు తాను రావడం జరిగిందని, పోలీసులు ఎందుకు ఆపుతున్నారని సమాధానం చెప్పాలన్నారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పలరాజు అన్నారు.

సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట మండలం కొమరవోలు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సమగ్ర మహిళ అవగాహన సంఘం (విమ్స్) ఆధ్వర్యంలో నాణ్యమైనవి వాయిదా పద్ధతిలో నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. సంఘ

సరుకులు ఇస్తున్న రమణ

అధ్యక్షుడు ఎల్వి.రమణ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే మా ప్రధాన లక్ష్యమన్నారు. మహిళల్లో విజ్ఞానాన్ని పెంచి, స్వావలంబనకు మార్గం చూపడమే మా దీర్ఘకాల లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎగ్రికల్చర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

గృహ నిర్బంధంపై నిరసన

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: సిపిఎం నాయకులు అప్పలరాజు గృహ నిర్బంధాన్ని ఖండిస్తూ స్థానిక ఇందిరా మార్కెట్లో జిల్లా కమిటీ సభ్యుడు అడిగడ్ల రాజు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నక్కపల్లి మండలం రాజయ్యపేట ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో సిపిఎం మత్స్యకారులకు అండగా నిలవడం సహించని రాష్ట్ర కూటమి ప్రభుత్వం, పోలీసులు తమ పార్టీ నాయకులపై తీవ్రమైన గృహ నిర్బంధాలు విధిస్తున్నారని విమర్శించారు.ఈ నేపథ్యంలో ఎం .అప్పలరాజును బయటకు వెళ్లకుండా నిర్బంధంగా ఉంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో కూటమి పార్టీల ప్రధానమైన నేతలు ప్రతిపక్షంలో ఉండగా బల్క్ డ్రగ్ వ్యతిరేక కార్యక్రమాలకు మద్దతు ఇచ్చిన సందర్భాలు ఉన్నప్పటికీ, ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం అదే ఆలోచనను లెక్కలోకి తీసుకోకపోవడం విలువలకు విరుద్ధమని నిలదీశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి, సాంబా పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ మండలం ఏఎల్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ప్రారంభమైన అల్లూరి సీతారామరాజు మెమోరియల్ 12 సబ్ జూనియర్ అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి 13 జిల్లాలు నుండి బాలబాలికలు 26 టీములు పాల్గొన్నాయి. వీరిలో విజయనగరం జిల్లా చెందిన సాఫ్ట్‌బాల్ బాలబాలికలు ప్రథమ స్థానం సాధించారు. బాలుర విభాగంలో ద్వితీయ స్థానం గుంటూరు, తృతీయ స్థానం నెల్లూరు జిల్లాలు కైవసం చేసుకున్నాయి. బాలికలు విభాగంలో ద్వితీయ స్థానం చిత్తూరు తృతీయ స్థానం గుంటూరు జిల్లా సాధించారు. వీరందరికీ ముఖ్య అతిథులు నర్సీపట్నం టౌన్ సిఐ జి.గోవిందరావు, గొలుగొండ, నాతవరం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిటికెలు తారక వేణుగోపాల్, నందిపల్లి వెంకటరమణ, ఏఎల్.పురం సర్పంచ్ ఎల్.సుజాత తదితరులు చేతుల మీదుగా విద్యార్థులకు షీల్డ్, మెడల్స్ ఇతర బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం టౌన్ జి.గోవిందరావు మాట్లాడుతూ, మొదటి మూడు స్థానాలు సాధించిన బాల బాలికలకు మెమెంటోస్, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జిల్లా ఎస్పీ స్పాన్సర్ చేశారని తెలిపారు. జాతీయ స్థాయిలో బాగా ఆడి విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రీడల్లో చదువుల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అన్ని ప్రాంతాల్లో క్రీడలు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. పోలీసుల గ్రామస్తులు సహకారంతో ఈ ఆటలు పోటీలు ఎంతో ఉత్సాహంగా సాగడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎస్పై వై.తారకేశ్వరరావుకి సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వై.తారకేశ్వరరావు, ఎంఈఓ కృష్ణప్రసాద్, సాఫ్ట్‌బాల్ సంఘం నాయకులు రమణ, ఎంవి.రమణ, శ్రీనివాసరావు, సమంత్ రెడ్డి, సూర్యదేముడు, సతీష్, భవాని, చంద్రమోహన్, కోచ్‌లు, పీడీలు పాల్గొన్నారు.

విజయం సాధించిన విజయనగరం జట్టు

మెడికల్ కాలేజీల ప్రయివేటుపరం తగదు

-9న మాజీ సిఎం జగన్ పర్యటనను జయప్రదం చేయాలి-మాజీ మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలను ప్రైవేట్ పరం చేస్తుందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. సోమవారం సాయంత్రం నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే గణేష్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైసిపి కార్యకర్తల సమావేశంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్సార్ ప్రభుత్వ హయాం లో మంజూరు చేసి నిర్మాణం చేసుకుంటున్న మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడాన్ని నిరశిస్తూ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 9న నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని మాకవరపాలెంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను సందర్శించడానికి వస్తున్నారన్నారు. వెనుకబడిన అనేక ప్రాంతాల్లో పేదలకు ఉచిత వైద్యం అందించడానికి ఈ మెడికల్ కళాశాలలు ఉపయోగపడతాయని ఆనాడు తమ ప్రభుత్వం మెడికల్ కాలేజీ లు నిర్మించడం జరిగిందన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రస్తుత ప్రభుత్వం వ్యతిరేకించడం సరైంది కాదన్నారు. వైఎస్సార్ ప్రభుత్వం అధికారం కోల్పోయిన తర్వాత జూన్ 2024 నుంచి పనులు ఆపేశారన్నారు. అమరావతిలో 2లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి సిద్ధమైనప్పుడు రూ.5000 కోట్లతో మెడికల్ కళాశాలలు ప్రభుత్వ రంగంలో పెడితే పేదలకు ఎంతో మేలు జరిగేదన్నారు.ప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలు చేస్తామన్నారు. కూటమి హయాంలో విద్య, వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయం ప్రైవేటుపరం అవుతున్నాయన్నారు. జిల్లా ప్రజలకు ప్రభుత్వ మెడికల్ కళాశాల కలగా మిగిలిపోతుందన్న తరుణంలో తమ నేత వైయస్.జగన్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు ఇక్కడకు వస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గణేష్, అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్, శోభా హైమావతి, మాకవర పాలెం ఎంపీపీ సర్వం, నియోజకవర్గ పరిశీలకులు రామరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అమర్‌నాథ్

సిపిఎం నేత అప్పలరాజు రెండో రోజూ గృహ నిర్బంధం

సిపిఎం నేత అప్పలరాజును గృహ నిర్బంధం చేసిన పోలీసులు

ప్రజాశక్తి-యస్.రాయవరం : నక్కపల్లి మండలం రాజయ్య పేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని గత 23 రోజులుగా మత్స్యకారులు చేస్తున్న శాంతియుత రిలే నిరాహార దీక్షలు దగ్గరకు వెళ్ళనీయకుండా గత రెండు రోజులుగా మండలంలో ధర్మవరం అగ్రహారంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. సోమవారం ఉదయం ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు శాంతి యుతంగా నిరసన తెలియజేస్తున్నారని, వారు చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వడానికి వెళ్తున్న తనను ఈ విధంగా గృహ నిర్బంధం చేయడం అప్రజాస్వామికమని, వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే అవుతుందని పేర్కొన్నారు. పోలీసులు కార్పొరేట్ సంస్థలకు తొత్తులుగా మారి, మత్స్యకారులకు అండగా నిలిస్తున్న సిపిఎం నాయకులను నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్‌లు పేర్కొన్నారు, గృహ నిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరని, వెంటనే నిర్బంధ కాండను విరమించుకోవాలని, సిపిఎం నేత ఎం.అప్పలరాజును విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అప్పలరాజును కలిసిన రాజయ్యపేట నాయకులు

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం అప్పలరాజుపై సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉందని ఇంటి దగ్గర నిర్బంధించిన విషయం తెలుసుకున్న రాజయ్య పేట బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు సోమవారం ఉదయం ధర్మవరం వచ్చి అప్పలరాజును కలిశారు. మత్స్యకారుల పోరాటానికి అండగా నిలిస్తున్న ఎం.అప్పలరాజుపై పోలీసులు ఈవిధంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఆంక్షలు విధించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్, పోరాట కమిటీ నాయకులు జి.సోమేశ్వరరావు, సిహెచ్.సోమేష్, టి.మాధవ, కాశీరావు, బి.అప్పలరాజు, కోదండ, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

అప్పలరాజును కలిసిన రాజయ్యపేట నాయకులు

ప్రజలందరి సహకారంతోనే స్వచ్ఛత సాధ్యం

జిల్లాస్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు అందజేత

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రజలందరి సహకారంతోనే స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యమని శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాల్లో సోమవారం జిల్లా స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవం కలెక్టర్ విజయ కృష్ణన్ అధ్యక్షతన జరిగింది. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పారిశుద్ధ్య కార్మికులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి, ఉద్యోగులకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, 84వ వార్డు కార్పొరేటర్ మాధంశెట్టి నీలబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, వేదికపై కలెక్టర్ విజయకృష్ణన్ తదితరులు